# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2, మే 2023 | 16 పేజీలు


## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం



2లో...

# అకాల వర్షం రైతులకు తీరని నష్టం

## నీట మునిగిన బొమ్మకల్ ఐకేపీ సెంటర్



2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా కరీంనగర్ జిల్లాలో రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది. వరుసగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఒకవైపు వరి పంట పొలాల్లో నీట మునగడంతో పాటు మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నీట మునగడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం ఆదివారం కురిసిన భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయింది. మరి కొన్ని చోట్ల నీట మునిగి తడిసి ముద్దయ్యింది. కరీంనగర్ జిల్లా రైరల్ మండలం బొనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకేపీ సెంటర్ భారీ వర్షం కారణంగా నీట మునిగి ఏకంగా చెరువును తలపిస్తుంది.



2లో...

## ఓపెన్ ప్లాట్ల వేలానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 2న మంగళవారం నిర్వహించే రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్ 22 ఓపెన్ ప్లాట్ల వేలానికి పకడ్బందీగా ఏర్పాటు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.




16వ పేజీలో...

## పోలీసు యంత్రాంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్

ప్రారంభోత్సవానికి సిద్ధమైన రామగుండం కమీషనరేట్ నూతన భవనం

8న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి



2లో...

## సిఎస్‌సి హెల్త్ క్యాంపును ప్రారంభించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ఐడిఓసి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం రోజు సిఎస్‌సి,హెల్త్ క్యాంపును జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ ప్రారంభించారు.

# అకాల వర్షం రైతులకు తీరని నష్టం

మొదటి పేజి తురువాయి..





అందులో ఉన్న ధాన్యం కుప్పలు నీట మునగడంతో మోటార్లతో నీటిని రైతులు ఎత్తిపోస్తున్నారు. ఈ సంఘటన అందరిని కలచివేస్తుంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం వర్షానికి తడిసి మొలకలు రావడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు పండించిన పంటను వర్షానికి తడవకుండా కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి భారీ వర్షాల కారణంగా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం పంట చేతికొచ్చే సమయంలో కూడా ఇదే తరహాలో భారీ వర్షాలు కురవడంతో రైతులు పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం ఈ పంట అయిన చేతికి వస్తే పోయిన సారి జరిగిన నష్టాన్ని కొంత వరకు అయినా పుడ్చవచ్చని భావించిర రైతులకు మళ్ళీ ఈసారి కూడా అకాల వర్షాలు తీరని నష్టంతో పాటు శోకాన్ని మిగిల్చాయనే చెప్పుకోవచ్చు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఈ సారి రెండు పంటలు చేతికే వచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతులకు నిరాశే మిగిలింది. కరీంనగర్ జిల్లాలోని బొమ్మకల్, దుర్శెడ్, గట్టుదుద్దేనపల్లి, చింతకుంట, గంగాధర, చిగురుమామిడి ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం కురియడంతో రైతులు భారీగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వరి పంటతో పాటు మరోవైపు మామిడికాయలు నేల రాలడం, మొక్కజొన్న, నువ్వు పంటలు అత్యధికంగా దెబ్బతినడంతో రైతులు ఈ సంవత్సరం రెండు పంటలు నష్టపోయినట్లు నష్టం అవుతుంది. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. కానీ గడిచిన మూడు సంవత్సరాలు రైతులు నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపినప్పటికి ఎటువంటి నష్టపరిహారం ఇంతవరకు రైతులు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సారి అయిన పంట పోయిన రైతులకు నష్టపరిహారం కట్టిస్తుందేమో ఇక వేచి చూడాల్సిందే మరి.

వర్షపాతం నమోదు వివరాలు..: ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 47.06 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అందులో కరీంనగర్ పట్టణంలో 91.8 మిల్లీమీటర్లు, కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడ్‌లో 86.8 మిల్లీమీటర్‌లు, మనకొండూరు మండలం గట్టుదుద్దెనపల్లిలో 64.8 మిల్లీ మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు. అదేవిధంగా సైదాపూర్ మండలం వెంకిపల్లిలో, మనకొండూర్ మండలం పోచంపల్లిలో 0.5 మిల్లీమీటర్ల అతి తక్కువ వర్షపాతం నమోదైందని, జిల్లాలోని మిగిలిన మండలాల్లోని గ్రామాల్లో మోస్తరు, తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి.

# 7గురికి శ్రమశక్తి అవార్డులు

**గోదావరిఖని, ప్రభాతవార్త**

మేడే దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న శ్రమ శక్తి అవార్డులో రామగుండం డివిజన్ 1కు అత్యధికంగా 7గురికి అవార్డులు వచ్చాయి. సోమవారం హైదరాబాద్‌లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఆర్జీ 1 జిఎం కమిటీ టిబిజికెఎస్ మెంబర్లు జనగామ శ్రీనివాస్ గౌడ్, పుట్ట రమేష్, బ్రాంచి కమిటీ మెంబర్లు కుశనపల్లి శంకర్, బాలయ్య, మైన్స్ కమిటీ మెంబర్ పొలాడి శ్రీనివాస రావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్, 11ఎ గని ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్ ఉన్నారు. సింగరేణి వ్యాప్తంగా అత్యధికంగా రామగుండం డివిజన్ 1 నుంచే అవార్డులకు ఎంపిక కావడం విశేషం. అవార్డులు అందుకున్న వారిని ఎమ్మెల్యే చందర్ అభినందించారు.



# అకాల వర్షానికి అన్నదాతకు తీవ్ర నష్టం

**- రైతులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో అతిగా అకాల వర్షం పడడంతో సోమవారం కొలనూర్ గ్రామంలో ఐకెపి, పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు సందర్శించి రైతులను ఓదార్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌తో అలాగే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల వరి పొలాలు కొన్ని కోయలేదని, అకాల వర్షానికి రాళ్ళు పడడంతో గింజలు రాలీ భారీగా నష్టపోయారని, కోసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో అరబెడితే వడ్లు తడిసి రంగు మారి మొలకలు ఎత్తుతాయని, కోసిన వరి పొలాలలను అంచనా వేసి వారికి నష్టపరిహారం అందించాలని అలాగే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసి నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు 6 నెలలు కష్టపడి పండించిన పంట నేలపాలు కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, సాయంత్రం కురిసిన వర్షానికి వడ్లు మొత్తం రాలయని, పంట నష్టాలు అంచనా వేసి నష్టపరిహారం అందించాలని, తడిచిన ధాన్యాన్ని ఒక్క గింజ తరుగు లేకుండా పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకుని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేంత వరకు, రైతులకు నష్టపరిహారం అందించేంత వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, రైతుల కోసం పోరాడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు, సామ చిన్న శంకర్, బైరి రవి గౌడ్, శ్యామ్ రెడ్డి, మల్లయ్య, మధునయ్య, అనిల్, నర్సయ్య, మల్లయ్య, కుమార్, సంపత్, నర్సయ్య, కరుణాకర్, సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

మొదటి పేజి తురువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత య్ కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఓపెన్ ప్లాట్ల వేలానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజి తురువాయి..

గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నిర్వహించే ఓపెన్ ప్లాట్ల వేలానికి సంబంధించి చేసిన ఏర్పాట్లను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో డిటిసిపి ఆమోదం పొందిన రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్‌షిప్‌లో మిగిలిన 22 ఓపెన్ ప్లాట్ల వేలం గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మే 2న ఉదయం 10.30గంటలకు నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, రామగుండం తహశీల్దార్ జావెద్‌పాషా తదితరులున్నారు.

### సిఎస్‌సి హెల్త్ క్యాంపును ప్రారంభించిన

## కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ సిఎస్‌సి వారి తరుపున పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని పట్టణ లేబర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.కావున ఈ యొక్క అవకాశాన్ని పట్టణ భవన నిర్మాణ కార్మికులందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి కృష్ణానగర్ క్యాంపు ఇంచార్జీ శ్రీనివాస్,రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలంలో ఘనంగా మేడే సంబరాలు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో వివిధ గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల, కనగర్తితో పాటు వివిధ గ్రామాలలో హమాలీ కార్మిక సంఘం తో పాటు పలు కార్మిక సంఘాలు, ఏఐటియూసి, సిఐటియు జెండాలు ఎగురవేసి మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ.... కార్మిక హక్కుల కోసం చికాగో నగరంలో 8 గంటల పనిదినాలు కల్పించాలని ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి రక్తం చిందించిన రక్తంలో తడిచిన జెండానే ఎర్రజెండా అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓదెలలో సోమిశెట్టి లింగయ్య, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, రామడుగు వెంకటేష్, గరిగంటి శంకరయ్య, బొల్లం శంకర్, సదానందం, మహిళా కార్మికులు హలీమా, కనగర్తిలో దళిత పోరాట హక్కుల రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి లక్ష్మణ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి, తాళ్ళపల్లి రమేష్, హమాలీ కార్మికులు రాజయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వీణవంక సర్పంచ్ నీల కుమార్ హజరయ్యారు. ఎలబాకలో హమాలీ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు హజరై జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో సంఘాల బాధ్యులు జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, హమాలీ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.



# రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే**



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు వెన్నంటు ఉండి రైతుకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం మండలం లోని ఆయా గ్రామాలలో వారి కొనుగోలు కేంద్రాలలోని వారు ధాన్యాన్ని పరిశీలిఆంచి రైతులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం గత పదిరోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటివరకు కూడా వరి ధాన్యాన్ని తూకం వేయకపోవడం ఏంటాని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యం,నాయకుల ఆసమర్థత వల్లనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయడం లేదన్నారు. వరి ధాన్యం ఒక్కొక్క బస్తా 40 కిలోల 700 గ్రామాలు తూకం వేయాల్సి ఉండగా,42 కిలోలు తూకాలు వేసి క్వింటాల్ కు రైతుల వద్ద నుండి ఐదు ఆరు కిలోల చొప్పున దోచుకుంటున్నారని ఆరో పించారు. కేంద్రాల్లో వేస్తున్న వరి ధాన్యం తుకాల పై జిల్లా కలెక్టర్,జెసిలకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక గింజ తూకం ఎక్కువ వేసిన ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల వెంట ఉంటామని,అందోళనలు చేపట్టిన రైతుల పక్షాన నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజనవేన సదయ్య, బంగారి రమేష్,మాదాసి సతీష్,అల్లంల దేవేందర్,రానవేన శ్రీనివాస్, సబ్బని రాజమల్లు,పులి ఇంద్ర కరణ్‌రెడ్డి, కటుకూరి రాజిరెడ్డి,రానవేన క్రాంతి,ఎండి రహీం,తదితరులు ఉన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. నాలుగవ రోజు సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శలకు నవన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నోటిఫికేషన్‌లో మూడేళ్లకే రెగ్యులర్ చేస్తామని ఒప్పదం చేసుకుని విధుల్లోకి తీసుకున్న ప్రభుత్వం నాలుగేళ్లు గడస్తున్నా ఇప్పటి వరకు క్రమబద్ధీకరణ చేయడం లేదన్నారు.వెంటనే జీపీఎస్‌ల క్రమబద్ధీకరణ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాసి సతీష్,గజనవేన సదయ్య,అల్లం దేవేందర్,రణవేన శ్రీనివాస్,బంగారు రమేష్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,గ్రామపంచాయతీ కార్మికులు గట్టయ్య రాజబాబు,బాబురావు,లక్ష్మణ్,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మేడే వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.హమాలీ సంఘం అడ్డలో హమాలీ సంఘం మండల అధ్యక్షుడు పాల మహేష్ జెండా ఎగరవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పనికి సరైన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ప్రమాదవశాత్తు మృతిచెందిన గాయాలు తగిలిన ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అని వారు డిమాండ్‌చేశారు. ప్రపంచ కార్మికులంతా ఐక్యమై సమస్యల సాధనకై పోరాడాలి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం మండల అధ్యక్షుడు పాల మహేష్,రవి,సాంబరావు, రాజయ్య, ఓదెలు,శ్రీను,సతీష్,అర్జున్,నరసయ్య, రాయనర్సు,ఓదెలు మొండి తదితరులు ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మకునికి తీవ్ర గాయాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన కోట శ్రవణ్‌కుమార్‌గౌడ్(33) అనే వ్యక్తి రోజువారి వృత్తిలో భాగంగా సోమవారం తాటిచెట్టు ఎక్కుతున్న సమయంలో మెకు జారి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీత కార్మికులు గమనించి పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి తరలించగా స్కానింగ్ తీసిన డాక్టర్ తలకు తీవ్ర గాయాలైనట్లు చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించినట్లు బంధువులు తెలిపారు. వైద్యఖర్చుల నిమిత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని సర్వాయి పాపన్నగౌడ్ మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం సలహాదారుడు చీకటి సంతోష్‌గౌడ్,ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారధ,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్,పూరెల్ల మొండయ్యలు ప్రభుత్వాన్ని కోరారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తమ



సమస్యల పరిష్కారం కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సోమవారనం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మద్దతు ప్రకటించి దీక్ష శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కే.వెంకటేశ్వరరావు,సింగిరెడ్డి ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, దుగ్యాల సంతోష్‌రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అందరూ కలిసి ఒకచోట కలుసుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడ్డ వారంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన స్నేహితులకు ఆత్మ శాంతి కలగాలని మౌనం పాటిం చారు. 36 సంవత్సరాల క్రితం తమకు పాఠాలు బోధించిన శర్మ, రాజన్న,సంపత్ కుమార్, మైసయ్య, స్వామిదాస్, సత్య నారాయణ, కాంత, సుధాకర్, మల్లయ్య,రవీందర్,బుచ్చిరెడ్డి,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సీల్డ్ అందించారు.

## నేరాలు-దారుణాలు

## సుందరగిరిలో కంటి వెలుగు పరీక్షలు ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సోమవారం రోజున కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్‌లు కలిసి ప్రారంభించారు. వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థులు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి సమస్యలు గుర్తించబడిన వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రజిత, ఎంపిటీసీ తిరుపతి, వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, దిలీప్‌కుమార్, శంకర్, సుజాత, వెంకవ్వ, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ఏఎన్‌ఎం నిర్మలాజ్యోతి, ఆశకార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్థులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి (పెసరిపల్లె)లో సోమవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వానరం చనిపోయింది. వానరం మృతి చూసిన గ్రామస్థులు అయ్యో పాపం అంటూ రోదించారు. మానవతా ధృక్పదంతో గ్రామస్థులంతా కలిసి వానరానికి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. రోడ్డుపై వెళ్ళే వాహనదారులు ఎదురుగా వచ్చే వానరాలు, శునకాలు, పశువులను చూసి జాగ్రత్తగా వెళ్ళాలని చేతులెత్తి మొక్కుతున్నారు. ఇందులో పెసరి కొమురయ్య, జీల అనిల్ కుమార్, బుర్ర శ్రీనివాస్, పెసరి నాగార్జున, వంతడ్పుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త : ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను పురస్కరించుకొని ఎలిగేడు



ధూళికట్ట గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచులు గొల్లే కావేరి,బూర్ల సింధుజలు మ ఆట్లాడుతూ 14 గంటల పని దినాల నుండి 8 గంటల పని దినాల కోసం ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా "మే డే" వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, తెలంగాణ బీడీ కాముగార్ ఫెడరేషన్, చైతన్య తెలుగునాడు బీడీ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యూనియన్‌ల నాయకులు మాట్లాడుతూ కనీస వేతనాల కోసం కార్మిక చట్టాలు అమలు కోసం 136క్రితం అమరవీరుల రక్తతర్పణంతో ఏర్పడింది ఎర్రజెండాని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను అదుపులోకి తీసుకురావాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవడం కోసం పోరాటాలకు ఉద్ధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



కార్మికుల హక్కుల పరిరక్షణకు జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పలు యూనియన్‌ల నాయకులు సుతారి రాములు, చెన్న విశ్వనాథం , రాధ, రాంబాబు, మహేష్, శ్రీనివాస్, రమేష్, చింత భూమేశ్వర్, గంగాధర్, ఎన్.గంగాధర్, రహీం, ఖలీం, తిరుపతి, రాజేశం, సరిత, నరేష్‌రెడ్డి, అనిత, శ్రీదేవి, బాలె గంగాధర్, లింబాద్రి, శంకర్, గౌతమ్, మన్సూర్, లక్ష్మీ, రాజేశ్వరి, భూమేష్, పేట భాస్కర్, బాల కృష్ణ, సాబీర్, లక్ష్మణ్, కృష్ణ ప్రసాద్, కరుణాకర్, లచ్చయ్య, రాజేష్, రాజమౌళి, ప్రభాకర్, వినోద్,






సురేష్, మురళి, బాబు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ ఆర్‌ఐపై చర్యలు తీసుకోవాలి

జాతీయ పార్టీ గద్దెను కూల్చిన రెవెన్యూ ఆర్‌ఐపై చర్యలు తీసుకొని, కేసు నమోదు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. పూలే -అంబేద్కర్ నగరంలో సీపీఎం జెండా గద్దెను కూల్చివేశాడని, అదే స్థలంలో మళ్లీ నిర్మించామన్నారు. అనంతరం జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుమ్మడి రమేష్, రజియాసుల్తానా, రహీనాబేగం, మమత, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నియోజక వర్గ కన్వీనర్‌గా కాంతయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం పిలుపు మేరకు నియోజక వర్గంలో నూతన కమిటీలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో భాగంగా సోమవారం పెద్దపల్లి నియోజక వర్గ కన్వీనర్‌గా చాతల్ల కాంతయ్యను, కో కన్వీనర్‌గా బొంకూరి నర్సయ్యను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర టరవ్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని నియామకపు ప్రతాలను అందజేశారు. అనంతరం సురేందర్ సన్ని మాట్లాడుతూ నెల రోజులలోపు నియోజక వర్గంలోని అన్ని మండలాల నూతన కమిటీలను ఏర్పాటు చేసి, త్వరలో జరుగబోయే బహిరంగ సభలో పూర్తి కమిటీని నియమించేలా పని చేయాలని అన్నారు. భవిష్యత్ భారత రాజ్యాంగ రక్షణ కోసం జరిగే యుద్ధానికి యువతను సిద్ధం చేయాలని సన్ని పిలుపునిచ్చారు.

# నంబర్ ప్లేట్ బిగించుకునేలా చొరవ తీసుకోవాలి

## మెకానిక్ వర్కర్లకు సూచించిన ట్రాఫిక్ ఎస్సై రామ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



నంబర్ ప్లేట్,సౌండ్ పొల్యూషన్‌కు కారణం అయ్యే సైలెన్సర్లు బిగించుకునే వాటి నియంత్రణకు కృషి చేస్తే అందరికి సహకరించిన వారు అవుతారని జగిత్యాల మెకానిక్ వర్కర్స్‌కి జగిత్యాల ట్రాఫిక్ ఎస్సైరామ్ సూచించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై ఆధ్వర్యంలో జగిత్యాల బైక్ మెకానిక్ ఓనర్స్,వర్కర్స్‌తో జగిత్యాల ట్రాఫిక్ ఎస్సైరామ్ సమావేశమయ్యారు.ఈ సమావేశానికి జగిత్యాల బైక్ మెకానిక్ ఓనర్స్ 100 మంది వరకు హాజరుకాగా,నెంబర్ ప్లేట్,నెంబర్ సరిగా లేని,సౌండ్ పొల్యూషన్ సైలెన్సర్ గల బైకుల విషయమై వారితో మాట్లాడగా వారు అటువంటి బైకులకు ఇకపై ఎలాంటి రిపేర్,సర్వీసెస్ చేయమని హామీ ఇచ్చారు.ఈ విషయంలో జగిత్యాల ట్రాఫిక్ పోలీసులకు సహకరిస్తామన్నారు.జగిత్యాల పట్టణ ప్రజలు తమ బైకు నెంబర్ ప్లేట్స్ సరిగా ఉండేలా,నెంబర్ ట్యాంపరింగ్ లేకుండా సౌండ్ పొల్యూషన్ బైక్ సైలెన్సర్ లేకుండా రూల్స్ ప్రకారం నియమాలను పాటించాలని సూచించారు.తనిఖీల్లో పట్టుబడితే వాహనాలను డిటైండ్ చేసి ఆర్డీవో కార్యాలయానికి అప్పగిస్తామని తెలిపారు.

# ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు

**సారంగాపూర్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో సిఐటీయు ఆధ్వర్యంలో 137వ మేడే కార్మిక దినోత్సవం వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు.క ార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పులి మల్లేషం,రంజిత్‌కుమార్,మోత్కూరి సత్యనారాయణ, శ్రీకాంత్, నవీన్, పెద్దిమల్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తరుగు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో ఐకెపి సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మకానికి ఐకెపి సెంటర్స్‌లో వరి ధాన్యాన్ని పోయగా కురిసిన వర్షాలకు తడిచి రంగు మారి, మొలకెత్తుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగకపోవడం వల్లనే అకాల వర్షాలతో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన అదనపు కలెక్టర్‌తో, సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని, నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో గన్నమనేని తిరుపతి రావు, గుర్రాల వాసు, తీగల సతీష్, నూనె సదయ్య, కారుపకాల చంద్రయ్య, పోలిసాని సుధాకర్ రావు, సురభీ రవీందర్ రావు, పోలుదాసరి శ్రవణ్ తదితరులున్నారు.

# జెడ్పీటిసికి పంచాయతీ కార్యదర్శుల వినతిపత్రం

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా వెల్గటూర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు మండ పరిషత్ ఆవరణలో శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు.వారు చేపట్టిన సమ్మెకు మద్దతుగా రావాలని కోరుతూ జెడ్పీటిసిల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు బి.సుధారామస్వామికి సోమ వారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు తాటిపర్తి కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి టి.నరేష్,వివిధ గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.



### పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సర్పంచ్‌ల మద్దతు....

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు చేపట్టిన విషయం విధితమే.సమ్మెలో భాగంగా నాల్గవ రోజు మండలానికి సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు వెల్గటూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిరవధిక సమ్మె చేపట్టగా పలువురు సర్పంచ్‌లు సోమవారం సమ్మెలో పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను గత నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన చేయ డం సరైన పద్దతి కాదన్నారు. వెంటనే పంచాయతీ కార్య దర్శులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,కొండల జగదీశ్వర్‌రెడ్డి, గెల్లు శేఖర్, కొమ్ము రాంబాబు, బొడుక మంజుల-గంగయ్య,నక్క రవితేజ, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి ఉన్నారు.

# మ్యారేజ్ బ్యూరో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లిలోని మొగల్పురలో తెలంగాణ మ్యాట్రిమోమినల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వతన్ మ్యారేజ్ బ్యూరో కార్యాలయాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సారిగా ఇలాంటి నిరుపేదలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి మ్యారేజ్ బ్యూరో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలు ఈ మ్యారేజ్‌బ్యూరోను సంప్రదించి పెళ్లిళ్లు జరుపుకోవాలని ఆశించారు. కార్యక్రమంలో మాజీ డిసిపి హబీబ్ ఖాన్, కౌన్సెలర్ ఖదీర్ ఖాన్, అలీముద్దీన్, ఎంఎ.మోహిత్, సైదుద్దీన్, జుబేర్, డాక్టర్‌అజిత్, రాష్ట్ర అధ్యక్షుడు టిఎండబ్ల్యూఎ సయ్యద్ ఫెరోస్‌తోపాటు తదితరులున్నారు.




# వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మేడే వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యాడ్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. హమాలీ సోదరులకు, దడువాయిలకు, ఆడకూలీలకు యూని ఫారంలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, మాజీ వైస్ చైర్మన్ జడల సురేందర్, రైతు సోదరులు,మార్కెట కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# అధికారికంగా మేడేను నిర్వహించాలి

### ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ముక్రం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ప్రపంచ దేశాల్లోని కార్మిక లోకానికి కర్షక పండుగను అన్ని దేశాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నారని అదే తరహాలో ఇండియాలో అధికారికంగా నిర్వహించాలని ఏఐటీయుసి జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం కోరారు. సోమవారం ఏఐటీయుసి ఆధ్వర్యంలో జగిత్యాలలోని పలు కూడళ్లలో బిడి,గ్రామ పంచాయతీ, మున్సిపల్ భవన నిర్మాణ, హమాలీ, మెడికల్ వివిధ రంగాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జెండా ఎగురవేసి మేడేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముక్రం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అక్కడి ప్రభుత్వాలు




మేడేను అధికారింగా నిర్వహిస్తారన్నారు. మన దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారింగా నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెంది కార్మికులను పట్టించుకోవడంలో పూర్తిగా విస్మరిస్తూ వస్తున్నారని ఎద్దేవా చేశారు. చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు 18 గంటల పనిదినాన్ని నిరసించి బానిస బతుకుల విముక్తి కోసం ఎనిమిది గంటల పనిదినం కోసం వేలాదిమంది కార్మికులు చేసిన పోరాట ఫలితమే మేడే అని అన్నారు. ఏఐటీయుసి జెండా కార్మికులకు అండగా పనిచే స్తుందని, ప్రభుత్వాలు అధికారికంగా సెలవు ప్రకటించకుండా కపట ప్రేమను చూపిస్తు న్నాయ న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మేడేను అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని ముక్రం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ముక్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా నాయ కులు కిరణ్, శ్రీనివాస్, ధర్మయ్య, అల్తాఫ్, మహేష్,డివి రాజు, రాజగంగు, రహిమా,లక్ష్మి,సతీష్,అక్రమ్‌లతో పాటు కార్మికులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు సన్మానం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ వాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తోట



మల్లికార్జున్ సహకారంతో 15వ వార్డులో గల ఎల్లమ్మ గుడి ఆవరణలో సోమవారం మున్సిపల్ కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను శాలువాలతో సన్మానించి,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ తోట మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే ఒకటో తేదిన ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు గత రెండు సంవత్సరాల క్రితం కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులు సైతం కరోనా సోకిన వారి వద్దకు రావడానికి సాహసించని సమయంలోనూ తమ ప్రాణాలను,కుటుంబాలను సైతం త్యాగం చేసి ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. కార్మికులను చిన్నచూపు చూడకుండా వారి సేవలను ఎల్లప్పుడు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

మేడే సందర్భంగా పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కార్మికుల,హౌసింగ్ బోర్డు కాలనీ హమాలీ సంఘం గోవింద్‌పల్లి భవన



నిర్మాణ కార్మిక సంఘముల కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు లేని సమాజంను ఊహించలేమని, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల వలనే పట్టణం పరిశుభ్రం ఉంటుందని, అలాంటి కార్మికులను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని,కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కమీషనర్ బి.నరేష్,కౌన్సిలర్లు బొద్దు జగదీష్,కూతురు రాజేష్,పంబాల రామ్‌కుమార్,కొలగాని సత్యం,నాయకులు,కార్మికులు ఉన్నారు.

## సిమెంట్ కుర్చీల అందజేత

*కథలాపూర్, ప్రభాతవార్త*



మండలం లోని పెగ్గెర్ల గ్రామంలో బాటసారులు సేద తీరేందుకు సిమెంట్ కుర్చీలను సింగిల్ విండో డైరెక్టర్ మార్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. గ్రామంలోని దేవాలయాలు, బస్‌స్టాప్, పబ్లిక్ స్థలాల్లో ప్రజల సేదతీరేందుకు సిమెంట్ కుర్చీలను అందించిన శ్రీనివాస్‌లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గన్నారపు రాజన్న, కారపు సత్యనారాయణ, మోత్కూరి సంజీవ్

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని వార్డు 9,11 లలో అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వీరి వెంట కౌన్సిలర్ విద్ది శ్రీలతరామ్మోహన్,కూతురు రాజేష్,నాయకులు ఆనంద్‌రావు,అధికారులు ఉన్నారు.

## జెఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలలో టాపర్‌గా జగిత్యాల విద్యార్థి

### ఆల్ ఇండియా 148 ర్యాంకు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జెఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్ష జనవరిలో జరుగగా రెండవ సెషన్ ఏప్రిల్ 6 నుండి 15 వరకు జరిగాయి. ఈ పరీక్షల్లో సాధించిన బెస్ట్ స్కోర్ (రెండు సార్లు వ్రాయగా వచ్చిన) ఆధారంగా ఎన్టీఏ తాజాగా ర్యాంకులను ప్రకటించింది. ఈ మెయిన్ పరీక్షలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు తమ సత్తా చాటారు. జగిత్యాలకు చెందిన వనమాల ఉమామహేశ్వర్,ఉషశ్రీ దంపతులు ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ మెకానికల్ డిపార్ట్మెంట్‌లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ వృత్తిరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారి అబ్బాయి వనమాల అమన్ ప్రీతమ్‌కు 299.98/300 మెయిన్ స్కోర్ సాధించి ఆల్ ఇండియా 148 ర్యాంకు పొందాడు. అడ్వాన్స్ లోనూ మంచి స్కోర్ సాధించి ఐఐటీ మద్రాస్‌లో బిటెక్ కంప్యూటర్ సైన్స్‌లో చేరాలన్నదే తన లక్ష్యమని, తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, కాలేజ్ లెక్చరర్స్ కోచింగ్ ఎంతో ఉపకరించిందని అమన్ ప్రీతం పేర్కొన్నారు.

## టిఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*




తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా మామిళ్ల రాజేందర్ ఏకగ్రీ వంగా రెండవ పర్యాయం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హైదరాబాద్ నాంపల్లిలోని టిఎన్జీవో రాష్ట్ర సంఘ కార్యాలయంలో 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా తరఫున జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మామిళ్ల రాజేందర్ రెండవసారి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మారం జగదీశ్వర్ నూతనంగా,రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి,నాయకులు అమరేందర్‌రెడ్డి,రవీందర్,జిల్లా కార్యవర్గం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిఎన్జీవోల సంఘం ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.

## ఫేస్‌బుక్ ప్రకటనతో మోసపోయిన బాధితుడు

### ఉద్యోగం పేరిట రూ.1.72 లక్షల టోకరా

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*




ఫేస్‌బుక్‌లో వచ్చిన ఉద్యోగ ప్రకటనకు చూసి రూ.1.72 లక్షలు మోసపోయాడు ఓ బాధితుడు. జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల శివప్రసాద్ ఉద్యోగం కోసం తన డిటెల్స్‌ను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. శివప్రసాద్ నంబర్‌కు వాట్సాప్‌లో గుర్తు తెలియని వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు పంపించమనగా శివ ప్రసాద్ దఫాలుగా రూ.1.72 లక్షలు పంపించాడు. సదరు గుర్తు తెలియని వ్యక్తి ఉద్యోగం ఇప్పించకపోగా ఎన్నిసార్లు ఫోన్‌చేసిన స్పందించక పోవడంతో మోసపోయానని గ్రహించి శనివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా రూరల్ ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెటుపల్లి వార్త

# ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్

## వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపిపి బాధినేని రాజమణి

బుగ్గారం,ప్రభాతవార్త :



వర్షానికి తడిసిన ధాన్యాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపిపి బాధినేని రాజమణి,రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ఫోన్ ద్వారా రైతులందరితో మాట్లా డించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌తో వ్యవసాయ శాఖ మంత్రితో సివిల్ సప్లై శాఖ మంత్రితో మాట్లాడామని రైతులు ఎవరు బాధపడవద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ సమయంలో అకాల వర్షాల పడటం చాలా బాధా కరమైన విషయమని ప్రజలు రైతు సోదరులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బుగ్గారం మండల కేంద్రంలోని గోపులాపూర్, సిరికొండ,మద్దునూర్,శెకల్ల గ్రామాలలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించి ప్రకృతి వైపరీత్యానికి ఎవరు ఏమి చేయలేరని చాలా బాధాకరమైన విషయమని రైతుల చేతికి వచ్చిన పంట వర్షాల వలన దెబ్బతినడం చాలా బాధా కరమని అయినా రైతులు ఎవరూ బాధపడవద్దు అని ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదు కుంటు ందని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు.రానున్న రోజులలో వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ తెలుపుతుందని రైతులు,ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. రైతులతో ఫోన్ ద్వారా మాట్లాడి అన్ని విధాల ప్రభుత్వ ఆదుకుంటుందని రైతులు ఎవరు బాధపడవద్దని తెలిపిన బుగ్గారం జెడ్పిటిసి బాధినేని రాజేంధర్‌కు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపిపి జోగినిపల్లి సుచెందర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దునూర్ ఎంపిటిసి గాడిపెల్లి మహేష్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్‌రహమాన్, మం డల మహిళా అధ్యక్షు రాలు సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు సుశీల నారాయణ, దివ్యప్రవీణ్, తిరుపతి, మమతా రమేష్, ఎంపిటిసి నోముల శ్రీలత చుక్కారెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి లచ్చన్న, వివిధ స్థాయి అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు దేవాలయ కొండపై శ్రీరామనామ మహాయజ్ఞం

### ఆలయ ఈవోకు వినతి పత్రం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొండగట్టు గుట్టపై శనివారం రోజున శ్రీరామ నామ మహాయజ్ఞం నిర్వహించుటకు అనుమతి కొరకు ఆలయ ఈవోకు వినతిపత్రం సమమర్పించారు.దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్ర అభివృద్ధికై యజ్ఞాలు భజనలు పారాయణాలు చేస్తూ వస్తున్నారు.కాగా శనివారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం ఒకటి వరకు శ్రీరామ నామ మహాయజ్ఞం నిర్వహి స్తున్నామని, అందుకు అనుమతి కావాలని వినతిలో కోరారు.ఈ కార్యక్ర మంలో కొండగట్టు ఆలయ పరిరక్షణ సమితి కన్వీనరన పోల్సాని సుగుణాకర్‌రావు, లింగంపెల్లి శంకర్,కన్నబోయిన ఓదెలు,అక్కపెల్లి రవీంధర్, మెరుగు కిషన్‌గౌడ్,భూస గంగాధర్,చెన్న దేవేంధర్,బండ నరసింహారెడ్డి, గుండు జగన్,తామరపు నరహరి,మిలుగురు కిషన్, కూరగాయల తిరుపతి,మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## వాల్గొండ జాతరకు బిజెపి నాయకుడి ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో జరగబోయే రేణుక ఎల్లమ్మ బోనాలు, గంగమ్మ జాతరకు సంబంధించి గౌడ సంఘ సభ్యులకు, గంగపుత్ర సంఘ సభ్యులకు కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు పూదరి నిశాంత్ కార్తీకే సోమవారం రూ.15వేలను సోమవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుపురపు మనోజ్, బండి రాజు, ఎగొలపు రాము, తోట ప్రశాంత్, గడ్డం మహేష్ పాల్గొన్నారు.

## అమర ప్రేమికుడి రెండవ వర్ధంతి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన పన్నాల సునీల్ రెండు సంవత్సరాల క్రితం ప్రేమ విఫలమై కుందన పల్లిలో రైలు కింద పడి ఆత్మ హత్య చేసుకున్నాడు.అప్పటి నుండి,తన తండ్రి ఐలయ్య,స్నేహితులు పన్నాల సునీల్ జ్ఞాపకార్థం ,రెండవ వర్ధంతి సందర్భంగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గెల్లు శేఖర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెల్లు శేఖర్, కార్యదర్శి శ్రీకాంత్,కారోబార్ హరీష్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో క్షుద్ర పూజలు కలకలం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు లేబర్ అడ్డా వద్ద గల మహాలక్ష్మి మెస్ ద్వారం షటర్ ముందు గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి క్షుద్రపూజలు చేసి కుంకుమ,పసుపు,నిమ్మకాయలు పేర్చి కోడిని కోసి వదిలిపెట్టి వెళ్లారు.యధావిధిగా సోమవారం ఉదయం 5.30 నిమిషాలకు మెస్ యజమాని కొలగాని రాజయ్య మెస్ తెరిచి మార్కెట్ వస్తువులు తీసుకొని వద్దామని మెస్ వద్దకు రాగా కోడిని కోసిన రక్తం,కుంకుమ,పసుపు నిమ్మకాయలు దర్శనమిచ్చాయి.నిర్ఘాంత పోయిన అంజయ్య జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కాగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## వైభవంగా ప్రారంభమై శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రతిష్టాపన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులో నిర్మించిన శ్రీ షిర్డిసాయి బాబా ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. కాగా వేదపండితులు మొదటిరోజు గణపతి పూజ, స్వస్తి పుణ్యహవచనం, పంచంగవ్యప్రసవా, ఋత్వికరణ, అగ్నిప్రతిష్టా, ఆంకురార్పణ, కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయిబాబా, దత్తాత్రేయ, గణపతి, శివనందీశ్వర విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా జరిపి ఆలయంకి తీసుకవచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ మార ్గం రాజగంగారాం, లోలం బోజయ్య, ముదం నర్సింలు, ఆరిగెల ముత్తన్న, లింగారెడ్డి, గ్రామస్థులు, సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## బిఎస్పి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఈనెల 7న హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో బిఎస్పి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఎస్పి పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయవతి బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను మండలంలోని గోధూర్‌గ్రామంలో సోమవారం బిఎస్పి శ్రేణులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు, నిరుద్యోగులకు దోపిడి పాలన నుండి భరోసా ఇవ్వడానికి తెలంగాణ భరోసా సభను నిర్వహిస్తున్నారాని ఇట్టి సభకు బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేణులు ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు తరలిరావాలని కోరారు. తెలంగాణను అందరి తెలంగాణగా మార్చడం కోసం, దొరల గడీల పాలన నుండి విముక్తి కోసం సంపద సమాన వాటకోసం, ఆత్మగౌరవం కోసం, దొరల గడీల పాలన నుండి , స్కాముల పాలన నుండి విముక్తి కోసం బహుజన ప్రజలందరి కోసం నిర్వహించే సభకు ఆధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార ్యక్రమంలో బిఎస్పి నాయకులు పెంట ప్రవీణ్, నవీన్, దోస భూమేశ్వర్, , దోస నర్సయ్య, బోయిని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధికారికంగా మేడే నిర్వహించాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రపంచ దేశాల్లోని కార్మిక లోకానికి కర్షక పండుగను అన్ని దేశాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నారాని అదే తరహాలో ఇండియాలో ఆధికారికంగా నిర్వహించాలని సిపిఐ జగిత్యాల జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్ కోరారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కొత్త బస్టాండ్ వద్ద జెండా ఎగురవేసి మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అక్కడి ప్రభుత్వాలు మేడేను ఆధికారికంగా నిర్వహిస్తున్నారాని మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెంది కార్మికులను పట్టించుకోవడంలో పూర్తిగా విస్మరిస్తూ వస్తున్నారాని ఎద్దేవా చేశారు. చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు 18గం.ల పనిదినాన్ని నిరసించి బానిస బతుకుల విముక్తి కోసం ఎనిమిది గంటల పనిదినం కోసం వేలాదిమంది కార్మికులు చేసిన పోరాట ఫలితమే మేడే అని తెలిపారు. సిపిఐ జెండా కార్మికులకు అండగా పనిచేస్తుందని, ప్రభుత్వాలు అధికారికంగా సెలవు ప్రకటించకుండా కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేడేను అధికారికంగా నిర్వహించి సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాఉకులు పాల్గొన్నారు.

## వెల్డింగ్ అండ్ ఇంజనీరింగ్ ఓనర్స్ అసోసియేషన్ అర్థిక సాయం అందజేత

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని వెల ్డింగ్ అండ్ ఇంజనీరింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల సంఘ సభ్యుడు ఎండి ఉస్మాన్ మృతి చెందడంతో రూ.75వేలను మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొండా మురళి మాట్లాడుతూ సంఘ సభ్యుడు ఎవరూ మృతి చెందిన రూ.75వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేస్తామని వారికి ఎంతో కొంత ఆసారాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్కె జలీల్, కార్యదర్శి జి.శ్రీనివాస్, వెంకటస్వామి, ఎంఎస్ సలీం, ఎర్రజి రవి, గద్దె శ్రీనివాస్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ టు విలేజ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని రేగుంట యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ టు విలేజ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను రేగుంట క్రికెట్ గ్రౌండ్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్, తహసీల్దార్ రవీంధర్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు బందెల నరేష్, సభ్యులు వేములవాడ దేవరాజం, మోతె రవి, కుందేళ్ళ రాజేష్, ఆశ్రఫ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చైతన్యనగర్‌లో కార్మికులు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు పొట్ట లక్ష్మినర్సయ్య, గద్దల బాలరాజు, గొరమంతుల మారుతి, సోమిడి రాజ్‌కుమార్, వెంకటేష్, నీరటి సుమన్, దేవయ్య, పొట్ట రవీంధర్, మద్దెల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టం అంచనా వేస్తున్న అధికారులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో వ్యవసాయాధికారులు పంటనష్టం అంచనా వేస్తున్నారు.మండలంలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు 6 వేల ఎకరాలు వరి,900 ఎకరాల మామిడి నష్టపోయినట్లు వ్యవసాయాధికారి జ్యోతి తెలిపారు.వారి వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణరావు,సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగారావు,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో ఘనంగా మేడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మేడే సందర్భంగా ఏఐఎస్టయి న్యూ అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి శాంతినగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. శాంతినగర్‌లో న్యూ జాతీయ అధ్యక్షుడు గుర్రం విజయ్ కుమార్ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రల ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. పవర్‌లూం కార్మికులకు యారన్ సబ్సిడి విడుదల చేయడంలో జ్యాపం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సోమిశెట్టి దశరథం, రవీందర్, పద్మక్క, సంగీతక్క, ఎల్లయ్య, శ్రీనివాస్, వైష్ణవి, అజాద్ తదితరులు పాల్గొన్నారు.

**-భారతీయ రాష్ట్రష సమితి ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో మేడే వేడుకలు**



బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికల జెండాను అవిష్కరిం చారు. అనంతరం టిఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ మాట్లాడుతూ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అముల చేయడం జరిగిందన్నారు. కార్మికులకు నేతన్న భీమా వంటి పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. భవన కార్మికులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులను అందిస్తూ ప్రమాదంలో మరిణించనట్లుయితే అరు లక్షలు, సహజంగా మరణిస్తే లక్ష 30 వేల రుపాయలు భీమా సౌకార్యం లభిస్తుందని అన్నారు. వర్కర్‌టు ఓనర్ పథకం వంటి సంక్షేమ అమలు చేయడం జరిగిం దన్నారు. కార్మికులను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కార్మిక నాయకులు శ్రీనివాస్, తోట అగయ్య, జిందం చక్రపాణి, దేవదాస్, గడ్డం చందన, రాజిరెడ్డి, సౌజన్య, మాదవి, సీమా బేగం, వనజ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇటీవల దళిత రత్న అవార్డులు అందుకుతున్న కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, కాంపల్లి సతీష్‌లను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి లంక సదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ 2 ప్రసాద రావు, అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, కాంగ్రెస్ కార్పొరేటర్ మహంకాళి స్వామి , బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మాదాసి రామ్మూర్తి, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రాజనర్సయ , అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌బొంకూరి మధు ముఖ్య అతిథులుగా హాజరై అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సాన్మనించారు. కార్యక్రమంలో



నాయకులు మంతెన లింగయ్య, పాల రాజేశం, దుబాసి బొందయ్య, రాసపల్లి రవి కుమార్, శనిగరపు రామస్వామి, ఇరుగురాల కిష్టయ్య, పోగుల రంగయ్య తదితరులున్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం అన్నారు. 137వ మేడేను పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా, శాంతినగర్‌లో మేడే వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సర్కారు పూర్తి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చి బడా కార్పొరేట్, పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తుందని అన్నారు. ఇది ఇలానే కొనసాగితే కార్మిక వర్గం భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని, దీన్ని వ్యతిరేకంగా ఉద్యమించాలని, చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాటాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెర్క సతీష్, చంద్రగిరి ఉదయ్, బొద్దుల రమేష్,



బండారి సదానందం, ఆరెపల్లి మానస్ కుమార్, ఈదునూరి ప్రేమ్, మాచర్ల అంజి, శంకర్, ఇరుగురాల్ల వంశీ, నరేష , మనోజ్, ప్రభాకర్ తదితరులున్నారు.

# రైతులు అధైర్యపడవద్దు...అండగా మేముంటాం

**- ఎంపీపీ పడగల మానస రాజు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని మేము అండగా ఉంటామని ఎంపీపీ పడగల మానస రాజు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిన్నటి రోజున అకాల వర్షంతో తడిసిన వరిధాన్యాన్ని ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వ ఐస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. మంత్రి కేటిఆర్, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఎంపీపీ అన్నారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి తంగళపల్లిలోని సప్తగిరి ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుకు వెళ్లి మిల్లు యాజమాన్యం కొనుగోలు చేసే విధంగా వారితో మాట్లాడి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు. తడిసిన ధాన్యాన్ని కాంటా పెట్టి త్వరగా మిల్లుకు పంపాలని సెంటర్ ఇంచార్జిని సిబ్బందిని ఆదేశించిన ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, ఎంపిటిసి కోడి అంతయ్య, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దోర్నాల జయరాంరెడ్డి, మండల జాగృతి అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, ఎడమల బాల్‌రెడ్డి, రంగు అంజయ్య, దొందటి రాజు, బెంద్రం నారాయణరెడ్డి, ఎగుర్ల కర్ణాకర్ రైతులు పాల్గొన్నారు.







# ఎర్రజండాతోనే వెట్టి చాకిరీకి విముక్తి

**వీర్నపల్లి, ప్రభాతవార్తః**





కోట్లాదిమంది కష్టజీవుల విముక్తితకి ఎర్రజండానే మార్గమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు అన్నారు. ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో వీర్నపల్లి మండలం కేంద్రంలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అమరవీరుల స్తూపం వద్ద సీపీఎం జండాను ఆవిష్కరించారు. మేడే స్పూరిగా కార్మికులు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. చికాగోలో చిందిన రక్తం మానవాలికి మార్గం చూపిందన్నారు. పాలకవర్గాలు తమ స్వార్థ ప్రయోజనాలకు కార్మికులను మభ్య పెట్టి పదవులు పొందారని చెప్పారు. భాజపా సర్కారు కార్మికులు పోరాడి తెచ్చుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తుందని చెప్పారు. దీంతో 12 గంటల పనివిధానంతో కార్పోరేట్ శక్తులకు కట్టుబానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. భాజాపా సర్కారు విధానాలపై సంఘటిత పోరాటం చేయని పక్షంలో కార్మిక లోకం పెద్ద ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, సర్పంచి పాటి దినకర్, సెస్ డైరెక్టర్ మల్లేశం, బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్‌నాయక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ప్రశాంత్, నాయకులు రాజం, నర్సయ్య, రాజు, రాములు, ప్రశాంత్, అంజయ్య, లక్ష్మినారాయణ, నరేందర్, మనోజ్, దినకర్, ప్రవీణ్, సుధీర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికై గ్రామానికి చెందిన సత్రపు సమ్మయ్య అనే సింగరేణి కార్మికుడు 25,016 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని సమ్మయ్య అందించారు. విరాళం అందించిన సమ్మయ్యను ఈ సందర్భంగా సర్పంచ్ సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, అల్లం లక్ష్మి రాజ్యం, తీర్థాల స్వామి, కెక్కర్ల శ్రీనివాస్, పెట్టెం లింగయ్య, గ్రామస్తులు ఉగ్గె వెంకటేశం తదితరులున్నారు.

# జనహిత కార్యక్రమానికి స్పందన కరువు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనహిత కార్యక్రమానికి స్పందన కరువైంది. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరైనప్పటికీ ప్రజల నుంచి ఏ ఒక్క విజ్ఞప్తి రాలేదు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జనహిత కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రావడం లేదు. ముఖ్యంగా మండలంలో భూ సమస్యలు, గృహ నిర్మాణ సమస్యలు ఉండగా పై స్థాయిలో ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో బాధితులు దరఖాస్తు చేయలేకపోతున్నారు. ఏది ఏమైనా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జనహిత కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు.

# మళ్లీ డబుల్ ఇంజనేనా..?

**- చందర్‌తో ఎవరిని జత కడతారు ? - రామగుండంలో రాజకీయ ప్రకంపనలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రామగుండం నియోజక వర్గం నుంచి టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నుంచి మళ్లీ డబుల్ ఇంజన్ పద్ధతిన ఎన్నికలు జరుగుతాయా అని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. గత ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అధికారికంగా పార్టీ టికెట్ అప్పటి రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు ఇచ్చినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడిన కోరుకంటి చందర్‌ను టిఆర్ఎస్ పార్టీ ఆర్థికంగా ఆదుకొని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే సత్తా ఉన్న చందర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్‌తో సింహం గుర్తుతో పోటీ చేసి ప్రజల మద్దతు పొందుతున్న కోరుకంటి చందర్‌ను పరోక్షంగా సహాయం చేసి కోట్లాది రూపాయల ఫండింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ దశలో రామగుండం నుంచి సోమారపు సత్యనారాయణపై గెలిచిన కోరుకంటి చందర్ మరుక్షణం గులాబీ గూటిలో చేరి గులాబీ కండువా కప్పుకొని కారు ఎక్కారు. ఆ తరువాత కొంత కాలానికి సోమారపు సత్యనారాయణ కారు పార్టీ నుంచి వెళ్లిపోయారు. అప్పుడు భారతీయ జనతా పార్టీలో చేరిన సోమారపు సత్యనారాయణకు పార్టీ అధిష్టానం కూడా తగిన ప్రాతినిధ్యం ఇచ్చింది. ఆయనకు పెద్దపల్లి జిల్లా భాజాపా అధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చింది. ఆ తరువాత మరేమీ జరిగిందో గానీ సోమారపు సత్యనారాయణ ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గాన్ని ఆమోదించకపోవడంతో సోమారపు సత్యనారాయణ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయినప్పటికీ ఆయనపై ఉన్న గౌరవంతో రాజీనామా కూడా ఆమోదించకుండా దాదాపు ఏడాదిన్నర కాలం అవకాశం ఇచ్చిన ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడం వలన జిల్లా అధ్యక్ష పదవిని తన రాజీనామా ఆమోదించింది. ప్రస్తుతం సోమారపు సత్యనారాయణ భాజాపాలోనే కొనసాగుతున్నప్పటికీ భయటి అవకాశాల కోసం చూస్తున్నట్లు వధంతులు ఉన్నాయి. అలాగే సోమారపు సత్యనారాయణ భాజాపా నుంచి రామగుండం ఎమ్మెల్యేగా పోటీలో ఉంటారా లేదా అనే ఇక్కడి రాజకీయ నాయకులతోపాటు రాజకీయ విశ్లేషకులతో కొనసాగుతున్న చర్చ అని చెప్పవచ్చు. రామగుండం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన సోమారపు సత్యనారాయణ భాజాపా పార్టీ నుంచి పోటీ చేయడానికి వందకు వంద శాతం ఆలోచనలు చేస్తున్నారని ఆయన సన్నిహిత వర్గాలు అంటున్నాయి. ఎందుకంటే రామగుండంలో బలమైన శక్తిగా మైనారిటీ ప్రజలు ఉన్నారు. ముస్లిం మైనారిటీ ప్రజలు భాజాపాకు ఓట్లు వేయరని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నారని తెలుస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీ తరుపున రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ బలమైన అభ్యర్థిగా ఉన్నారు. ఇక ఆయనకు ఏ దారి కనిపించడం లేదు. కేవలం బిఆర్ఎస్ కారు పార్టీ మాత్రమే ఉంది. అ యితే అక్కడ కూడా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా గట్టిగానే కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమారపు సత్యనారాయణ తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని సన్నిహితులు, మిత్రులు సలహాలు ఇస్తున్నారని తెలుస్తుంది. ఇక అత్యంతరం లేని పరిస్థితులలో సోమారపు సత్యనారాయణ రామగుండం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ఆయనను బ్యాక్ ఇంజన్‌గా కారు పార్టీ ఉపయోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురవేయాలి హ్యాట్రిక్ సాధించాలని గులాబీ శ్రేణులు వ్యూహాలు పన్నుతున్న అంచనాలు, అవసరమైతే అందిపుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది గాక గులాబీ పార్టీలో ఆశావాహుల సంఖ్య కూడా మరో ఆరుగురు అంటే చందర్ కలిపితే ఏడుగురు అభ్యర్థులు రామ్గుండంలో పోటీ పడుతున్నారు. ఒక వేళ అనుకోని పరిణామాల ఫలితంగా చందర్ మళ్లీ రామగుండం నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుతో తెరపైకి వచ్చిన ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే రాజకీయాలలో ఏది కూడా శాశ్వతం అనే పరిణామాలు ఉండవని రాజకీయ పండితులు కూడా గుర్తు చేసిన ఉదాహరణలు ఉన్నాయి. ఏది ఏమైనా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఫ్రంట్ ఇంజన్ కాకపోతే బ్యాక్ ఇంజన్ గ్యారంటీ అని పరిశీలకులు భావిస్తున్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయంలో శ్రీరామ నామ మహా యజ్ఞం



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న క్షేత్రంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 6న శ్రీరామ నామ మహా యజ్ఞం నిర్వహించేందుకు ఆలయ అధికారులు అనుమతి ఇవ్వాలని కొండగట్టు ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కొండగట్టు ఆలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పోల్సాని సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో సమితి బృందం ఆలయ అధికారులు కలిసి వినతి పత్రం అందించారు. గత ఐదు సంవత్సరాలుగా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికై యజ్ఞాలు, భజనలు, పారాయణాలు, సుదర్శన యగాలను నిర్వహించామని, ఈనెల 6న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఆలయంలో శ్రీరామ నామ మహా యజ్ఞాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ పరిరక్షణ సమితి కన్వీనర్ సుగుణాకర్ రావుతో పాటు లింగంపల్లి శంకర్, కన్నెబోయిన ఒదెలు, అక్కపల్లి రవీందర్, కిషన్ గౌడ్, భూస గంగాధర్, చిన్న దేవేందర్, బండ నరసింహ రెడ్డి, గుండు జగన్, నరహరి, కిషన్, తిరుపతి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ మాసంలో సింగరేణి ఆర్జీ 2లో 100శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జిఎం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఏప్రిల్ మాసంలో సింగరేణి ఆర్జీ 2 నుంచి 7,53,400 టన్నుల లక్ష్యానికి గాను 7,54,862 టన్నులతో వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జిఎం ఎ.మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 49,95,000 క్యూబిక్ మీటర్లకు గాను 48,54,693 క్యూబిక్ మీటర్లతో 97శాతం ఓబి వెలికి తీసినట్లు పేర్కొన్నారు. 7,53,631 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఉపరితల గనులకు ధీటుగా వికెపి గని 166శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించి దూసుకెళ్తుందని, ఈ సందర్భంగా గని ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. అకాల వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత మేర ఆటంకం ఏర్పడిందని, అయినప్పటికీ లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో ఉద్యోగుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని గనుల వద్దనే మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసిన విషయం తెలిపిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉత్పత్తి చేస్తూ లక్ష్యాలను సాధించాలని జిఎం ఎ.మనోహర్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.




# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు వినతి



**రామడుగు ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వాగు పై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకున్నందున సగం పనులు చేసి మధ్యలోనే వదిలేసిన కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ వార్డు సభ్యులు కలిసి జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌కు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. వాగుపై ఉన్న బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నందున నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ప్రయాణీకులు తీవ్ర అవస్థలకు గురౌతున్నారని దీంతో ఏ క్షణాన పాత బ్రిడ్జి కూలిపోతుందోనని భయాందోళనలకు గురవుతూ ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా మధ్యలోనే నిర్మాణం వదిలేసిన బ్రిడ్జి కాంట్రాక్టర్‌కు త్వరగా నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయగలరని ఆ వినతి పత్రంలో వారు కోరారు.

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన అడ్వైజర్ మైనింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సంస్థ అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్.ప్రసాద్ సోమవారం సందర్శించారు. ఈ



సందర్భంగా జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సమావేశమై ఏరియాకు సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలపై సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించారు. గుత్తేదారుల ఓబి తొలగింపు వివరాలు, అకాల వర్షాలు, వర్షాల వల్ల నీటి ప్రవాహాను బయటకు పంపించడం, వరద కాలువల పునరుద్ధరణ, వర్షాల వల్ల బొగ్గు రవాణాకు ఇబ్బంది కలగకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయడం, వర్షా కాలంలో బొగ్గు రవాణా చరేసేందుకు, నిల్వ సామర్థ్యం పెంచుకోవడం, బొగ్గు అవసరాలను దృష్టి పెట్టుకొని రాబోయే రోజుల్లో వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సమయాభావం లేకుండా అందించే విధంగా సూచనలు చేశారు. ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఓసిపి 3 గని మేనేజర్ డి.రమేష్, సర్వే అధికారి కోటేశ్వర్ రావు, డ్రాగ్‌లైన్ ఇన్‌ఛార్జి విజయ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ మహరాజ్ హిందూ పరిరక్షణ కోరకు ఎంతగానూ పోరాటం చేశారని శివాజీ ఆశాయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విగ్రహ దాత ఉపసర్పంచ్ బద్దం తిరుపతిని సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సరాజనర్సయ్య, ఎంపీటీసీ దులూరి నర్సింలు, కొంగరి సాయికృష్ణ, రాజేందర్, రవి, భూమరెడ్డి, అంబేద్కర్, గంగనర్సయ్య, ప్రశాంత్, గోపి, హరీష్, మహిపాల్‌రెడ్డి, నరేష్, రాజేశం, మురళీధర్‌రెడ్డి, గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలు యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి

**- గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:** క్రీడలు యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డిఅన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో పాల్గొంటే క్రమశిక్షణ కలుగుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలలో మున్సిపల్ పరిధిలోని 14 వార్డులకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ జట్లకు ఆయా వార్డుల కౌన్సిలర్లు, టీషర్టులను, బ్యానర్‌లను ఇతర సామాగ్రిని ఎంపిపి చిలుక రవీందర్, మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, మాదూరి శ్రీనివాస్, మహేషుని సంధ్య మల్లేశం, చేపూరి హేమ సత్యనారాయణ, రాజన్నల ప్రణీత రాజు, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, దండే జమున క్రిష్ణ, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, నిర్వహకులు మరిమడ్ల రాజిరెడ్డి, నాయకులు బత్తిని సంపత్, మావురం మహేష్, కస్తూరి శ్రీధర్, చీకట్ల కుమార్, బత్తిని ప్రశాంత్, రొద్దవేణి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# వరద దాటికి కొట్టుకు పోయిన ధాన్యం..దిక్కుతోచని స్థితిలో రైతు

- పరామర్శలు తప్ప పట్టించుకునే నాథుడు లేడని రైతు ఆవేదన

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలకు ఆగం అవుతున్న అన్నదాతలు వరద దాటికి కొట్టుకుపోయిన సుమారు అరవై క్వింటాళ్ళ ధాన్యం ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు... గోపాల్‌పల్లె గ్రామానికి చెందిన రైతు జగ్గు నరేష్ తన ఐదెకరాల భూమిలో వరిపంట సాగుచేస్తే తూకం నుండి మొదలుకొని వరికోత అయ్యే వరకు పంటకు పట్టిన చీడ, పీడలతో అధిక రసాయన ఎరువులు వాడాల్సి వచ్చి అప్పులు చేసి అధిక పెట్టుబడులు పెట్టి పంటను కాపాడుకొంటే పదిహేను రోజుల క్రితం వడగళ్ళ వాన పడి సగం పంట నేలపాలు కాగా మిగిలిన పంటనైనా చేతికి వస్తే కనీసం పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందని ఆశ పడగా, కోతకోసి రాశులుగా పోసిన ధాన్యం ఆదివారం కురిసిన వర్షంతో వరద నీటి ప్రవాహానికి నాలుగు ఎకరాల్లో కోసిన ధాన్యం మూడు రాశుల్లో రెండు రాశులు పూర్తిగా కొట్టుకుపోవడంతో రైతు గుండెలవిసేలా రోదించారు. నాయకులు పరామర్శలు చేస్తూ పోతున్నారే తప్ప ఆదుకొనే నాథుడే లేడని




దిక్కుతోచని స్థితిలో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు అరవై క్వింటాళ్ల ధాన్యం కొట్టుకుపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కనపడ్డ నాయకుడినల్లా ప్రాధేయపడుతున్నాడు.

# మే 2న సదరం స్లాట్ బుకింగ్

- డిఆర్‌డిఓ వి.శ్రీధర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం మే 2న మంగళవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు మే 4, 18 తేదీలలో నిర్వహించే క్యాంప్ స్లాట్ల కోసం, దృష్టి లోపం ఉన్న వారు మే 11 నాటి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు మే 17వ తేదీ స్లాట్ కోసం, వినికిడి లోపం ఉన్న వారు మే 25 నాటి స్లాట్ నమోదు కొరకు మే 2న ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ శ్రీధర్ తెలిపారు.

# వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అతిపురాతనమైన ఆలయంగా వెలుగొందుతున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నేడు వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.సోమవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి ఆదేశానుసారంగా శ్రీరాధ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదనగోపాల స్వామి వారి పంచాహ్నిక ధ్వజారోహణ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రముఖ జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.దశాబ్దాల చరిత్ర కలిగిన ఆలయంలో ప్రతియేటా స్వస్తిశ్రీ శ్రీశోభకృతునామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం మొదలు వైశాఖ బహుళపాడ్యమి శనివారం వరకు ఆరు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.నేడు సోమవారం రక్షాబంధనం, గ్రామ ప్రదక్షిణం, విశ్వక్సేనారాధనం, రక్షాబంధనం, కంకణధారణ దీక్షాస్వీకారం, భక్తులు కళ్యాణం,ఇతర ఉత్సవములో పాల్గొనేవారు ముందుగా తెలపాలని సూచించారు.ఆలయంలో విద్యుత్ కాంతులు, చలువ పందిర్లుతో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయంలో వేద పండితులు, భక్తులు,మహిళలు,పాల్గొన్నారు.

## గొర్రె, మేకల పెంపకదారుల

# సహకార సంఘ అధ్యక్షుడిగా సదానందం



**చిగురుమామిడి ప్రభాతవార్త:** చిగురుమామిడి గ్రామ గొర్రెలు, మేకల పెంపక దారుల సహకార సంఘ అధ్యక్షుడిగా ముక్కెర సదానందంను ఆదివారం రోజున జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా అన్న సమ్మయ్యలు ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా పోతవేని అనిల్, కాశవేని ఓదెలు, చౌదరి మనోజ్, కాశవేని రాజయ్య, ముక్కెర మహేశ్వరి, చౌదరి లావణ్యలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ముక్కెర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నిక పట్ల సహకరించిన యాదవ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, యాదవ కుల సంఘ అభివృద్ధితో బాటు, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సదానందం హామీ ఇచ్చారు. 164 మంది యాదవ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సకాలంలో వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించాలి

- సమిష్టి కృషితోనే సెస్ అభివృద్ధి సాధ్యం - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. నాణ్యమైన విద్యుత్ అందాలన్న సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో సెస్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ మాసంలో 57, 45 వేల 878 విద్యుత్ బకాయిలు వసూలైనట్లు తెలిపారు. 100 శాతం విద్యుత్ బకాయిలు రావాల్సిఉండగా దీంతో 70 శాతం మాత్రమే వినియోగదారులు బకాయిలు చెల్లించినట్లు వివరించారు. నెలవారీగా 100 శాతం బిల్లులు చెల్లించిన నాడే విద్యుత్ సంస్థ ప్రగతి బాటలో నడుస్తుందన్నారు. వినియోగదారులకు విద్యుత్ పరమైన సమస్యలు ఉన్న పక్షంలో నేరుగా సెస్ డైరెక్టర్‌ను కానీ అధికారులకు కానీ తెలియజేయాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పాలకవర్గం అధికారులు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. పంట పొలాల వద్ద ఉన్న అక్రమ కనెక్షన్లను రైతులు రెగ్యూలరైజ్ చేసుకుని సంస్థను కాపాడాలని సూచించారు. సెస్ సంస్థను అభివృద్ధి బాటలో నడిపించడానికి రానున్న కాలంలో వినియోగదారులకు



ఎలాంటి సంబంధం లేకుండా ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాన్ని పరిశీలిస్తామన్నారు. ప్రతిఒక్క వినియోగదారులు సెస్ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఏఈ సిద్దార్థ, వినియోగదారులు లింగం యాదవ్, కమ్మరి రాజారాం, శివయ్య, వహీద్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరగిరి వెంకటేశ్వర ఆలయ చైర్మన్‌గా గందె సంపత్

- నియామకపు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్




**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుందరగిరి గ్రామ శ్రీ వేంకటేశ్వర ఆలయ కమిటీ నూతన కమిటీ చైర్మన్‌గా గందె సంపత్ కుమార్‌ను నియమించినట్లు నియామకపు పత్రాన్ని క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అందజేశారు. ఇందులో పాలకవర్గ సభ్యులుగా బొల్లబత్తిని మహేష్, తాళ్లపెల్లి కిరణ్‌కుమార్, గుండెకారి మాధవ్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంథెన మహేందర్, బొల్లం వెంకటలక్ష్మిలు నియమితులయ్యారు. నూతన కమిటీ చైర్మన్‌ను, పాలక వర్గ సభ్యులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే, ఎంపిపి, జడ్పీటీసీ, వైస్ ఎంపిపి, సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, సుందరగిరి గ్రామస్థులకు ఆలయ నూతన చైర్మన్ గందె సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐటి పార్కు ఏర్పాటుకు

# అనుమతివ్వాలని సిఎంను కోరిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అంతర్గాంలో ఐటి పార్కు ఏర్పాటుకు అనుమతివ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. నూతనంగా ప్రారంభించబడిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. నియోజక వర్గ పరిధిలోని అంతర్గాం మండలంలో ఈ నెల 8న ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని సిఎంను ఎమ్మెల్యే కోరారు. ఐటి పార్కు ఏర్పాటుపై ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య తదితరులున్నారు.

**మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయండి..:** రామగుండంలో మహిళా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని హోం మంత్రి మహమూద్ అలీని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. నూతన సచివాలయంలోని ఛాంబర్‌లో సోమవారం హోంమంత్రిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై సాను కూలంగా స్పందించారని ఎమ్మెల్యే చెప్పారు.



# కేంద్రాల ప్రారంభం జాప్యమే రైతులకు శాపంగా మారింది

- మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో అకాల వర్షంతో తడిచి ముద్దగా మారిన ధాన్యాన్ని, దుఃఖంలో ఉన్న రైతుల్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సోమవారం రోజున సింగిల్‌విండో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరవై రోజుల ముందే కేంద్రాల్ని ప్రారంభించినట్లు అయితే రైతులకు అకాల వర్షాంతో కొంత మేరకు నష్టం తగ్గేదని అన్నారు. ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని, బస్తా 42 కిలోలతో బాటుగా అదనంగా బస్తాల కోతలు విధిస్తే మాత్రం ఊరుకునేది లేదని, ధాన్యాన్ని మిల్లుల వద్ద దించే సాకుతో ఒక్కో ట్రాక్టర్ లోడుకు అయిదు నుంచి ఆరు బస్తాల కటింగ్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారని, ఈవిషయంలో కలెక్టర్‌తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని పొన్నం ప్రభాకర్ రైతులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్‌కుమార్, మండల నాయకులు సాంబారి బాబు, ఎండీ షాబుద్దీన్, కోనేటి రాములు, పూదరి వేణు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు భరోసా కల్పించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఎవరూ నిరాశ పడకూడదని, రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జడల సురేందర్, డిఎంఓ జిన్నా రామచంద్రా రెడ్డి, మార్కెట్ సెక్రటరీ, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# కొత్తపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. 30 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గతంలోని స్మృతులను గుర్తుచేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాలతో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. 9 రోజుల పాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించుకున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఎంపీపీ వంగ కరుణ గ్రామ సర్పంచ్ అక్కపల్లి స్వరూపలతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు నాగపురి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు దగ్గరుండి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

పాలకుర్తి, ప్రభాతవార్త.



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పాలకుర్తి మండలంలో తడిసిన ధాన్యాని న, దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఈసాలతక్కళ్ళపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర శ్రీనివాస్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి మక్కాన్‌సింగ్ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను ఓదార్చారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తీసుకు వస్తామని మక్కాన్‌సింగ్ రైతులకు భరోసా ఇచ్చారు. ఆరుగాలం శ్రమించిన రైతన్న అకాల వర్షాల వల్ల నష్టపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మీనామేషాలు లెక్క పెట్టకుండా రైతులను ఆదుకోవాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, అవసరమైతే రైతులందరినీ సమీకరించి, రైతుల పక్షాన పెద్దపల్లిలో ధర్నాకు దిగుతామని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజ్‌కుమార్, వైద్య నరేష్ తదితరులున్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధి ఒకే ఒక్కరు హాజరు

**-- ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన ప్రజా ప్రతినిధులు**

**-- కోరం లేక రెండవసారి మండల సర్వసభ్య సమావేశం వాయిదా**

జమ్మికుంట, ప్రభాత వార్త:





జమ్మికుంట మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించాల్సి ఉండగా కోరం లేక ఎంపిడివో కల్పన వాయిదా వేశారు. సోమవారం జమ్మికుంట ఎంపిడివో కార్యాలయంలో జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు లేక వాయిదా వేశారు. అధికారులు హాజరైనప్పటికి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కాకపోవడంతో రెండోసారి సమావేశాన్ని ఎంపిడివో వాయిదా వేయడం జరిగింది. మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదానందం ఒక్కరే ప్రజా ప్రతినిధి హాజరయ్యారు. పది మంది ఎంపిటిసిలకు గాను ఒక్కరు కూడా సమావేశానికి హాజరు కాలేదు. వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికి ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో తెలిపారు. ఆకాల వర్షంతో మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు నీట మునగడం వరి ధాన్యం తడిసి ముద్దవ్వడం రైతులు నష్టపోయినా పంటను చూసి గుండెలు అవిసేల బాధపడుతున్న తరుణంలో స్పందించాల్సిన ప్రభుత్వం తాత్సారం చేస్తున్నట్లు కన్పిస్తుంది. ఏ గ్రామానికి వెళ్ళిన రైతుల కన్నీరే కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు రాకపోవడం కూడా ఇది ఒక కారణం అయ్యి ఉండోచ్చు. ఎందుకంటే తడిసిన ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ పక్కన పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉండడం, గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ పక్కన పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉండడం గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. అనడానికి ఇది నిదర్శనమని వివిధ గ్రామాల గ్రామస్తులు తెలుపుతున్నారు. అభివృద్ధి సంక్షేమంపై చర్చించాల్సిన సమయంలో ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి రాకపోవడం గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నట్లు తెలుస్తుంది. ఒక వైపు పంచాయతీ కార్యదర్శుల సమ్మె అకాల వర్షంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతున్నట్లు పలు గ్రామాల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కొన్ని శాఖల అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండకుండా దూరప్రాంతాల నుండి వస్తుపోవడం మరి కొంత మంది అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు మిషన్ భగీరథ అధికారుల వల్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వారు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కల్పన, ఎంపివో సతీష్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్, ఏవో గోవర్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ అధికారి శిరీష, పలువురు ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

**-- సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రపంచ కార్మిక 137వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట జోన్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మేడే ఉత్సవాల్లో భాగంగా అంకుషాపూర్ అలాగే రైస్‌మిల్ ఆపరేటర్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ.... హమాలీ కార్మికులకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు పై బడిన హమాలీ కార్మికులందరికి నెలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుండి తీసుకోకుండా హమాలీ డబ్బులు ప్రభుత్వమే క్వింటాల్ కి 50 రూపాయలు ఇవ్వాలని అన్నారు. చికాగో పట్టణంలో అనేక మంది ప్రాణాలు అర్పించి 8 గంటల పనిదినాలు సాధించుకున్నారని, బిజెపి అధికారంలోకి వచ్చాక రోజుకు 12 గంటలు పనిచేసేలా చట్టాలను సవరించి 4 లేబర్ కోడ్‌లు తీసుకువస్తుందని, పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ కార్మికుల నడ్డి విరిచే విధంగా చట్టాలను మార్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలైన హమాలీ కార్మికులందరికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాములు, జక్కుల రమేష్ యాదవ్, నాయకులు కిషోర్ కుమార్, గేరే రాజ్ కుమారి, బండ సురేష్, ఆడెపు రాయనర్సు, గడ్డం శోభన్, కుమార్, రావుల ఓదెలు, కిరణ్ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం నష్టపోకుండా సూచనలు పాటించాలి

ముత్తారం, ప్రభాతవార్త.

అకాల వర్షంతో పొలంలో, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం రంగు మారకుండా, మొలకలు రాకుండా ఉండేందుకు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10లీటర్ల నీటికి 500 గ్రాముల ఉప్పును కలిపి ధాన్యంపై పిచికారి చేయాలని, నేరుగా వెదజల్లవద్దని సూచించారు. ప్రతీ ఒక్క రైతు ధాన్యం నష్టపోకుండా వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని సూచించారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



మే డే ను పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్మిక దినోత్సవ వేడుకలను శ్రామికులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని హమాలీ సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రధాన రహదారి వెంబడి కార్మిక జెండాలను పట్టుకుని కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... శ్రమను గుర్తిద్దాం... శ్రామికుడిని గౌరవిద్దాం యాంత్రిక యుగం రాక ముందు మనుషులు గంటలకు పనిచేసి యాజమాన్యుల దగ్గర బానిస బతుకులు బ్రతికే వారని, ఎప్పుడైతే మనిషి తన మేధా సంపత్తి ఉపయోగించి యంత్రాలను కనిపెట్టాడో అప్పటి నుండి తనకంటూ కొన్ని నిర్దిష్టమైన పనిగంటలు ఉండాలని, ఎనిమిది గంటల సమయాన్ని కేటాయించుకోవడం కోసం తన హక్కుల సాధన కోసం ఎనలేవని పోరాటం జరిపిన రోజుకు చిహ్నంగా మే ఒకటవ తారీఖున అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, ఆర్తిదారులసంఘం నాయకుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, హమాలీ సంఘం నాయకుడు ఒల్లాల శ్రీనివాస్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా మేడే వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముత్తారం మండల కేంద్రంలో కాసర్ల గడ్డ వద్ద హమాలీ సంఘం కార్మికులు మేడే జెండాను ఎగురవేశారు. చికాగో అమరవీరుల పోరాటంతోనే 8గంటల పని దినం అమలు జరిగిందని, వారి పోరాటాన్ని కార్మిక వర్గం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

# రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదు

**- తడిసిన ప్రతిగింజను కొనుగోలు చేయాలి**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించుకునే సమయంలో రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని రైతులను ఇబ్బందులకు గురిచేసి ఆరు రైస్‌మిల్లులను జిల్లా వ్యాప్తంగా బ్లాక్‌లిస్టులో పెట్టారని ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గత రెండురోజుల నుండి కురుస్తున్న ఆకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు కే ంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. పట్టణంలోని పోచమ్మవాడలోని కొనుగోలు కేంద్రంతో పాటు పవర్‌హౌజ్‌కాలనిలోని కొనుగోలు కే ంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుగోలుచేయటం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దని ఆయన భరోసా నిచ్చారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతుకు నష్టం కల్గించే ఏపనిన ప్రభుత్వం చేపట్టదన్నారు. రైతులు రైస్‌మిల్లుల వద్ద ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని రైతులను ఇబ్బందులకు గురిచేసే మిల్లర్లపైన అధికారులు చర్యలు తీసుకుం టున్నారని ఆయన అన్నారు. రైతుకు మద్దతు దర కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని మొత్తం మిల్లర్లు కొనుగోలు చేయాల్సిందే అన్నారు. ఆకాల వర్షంతో తడిసిన ధానా ్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈవిషయంలో ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, పాపారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎగిరిన ఎర్ర జెండాలు

**- గోదావరిఖనిలో ఘనంగా మేడే వేడుకలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.





ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు గోదావరిఖనిలో సోమవారం ఘనంగా జరిగాయి. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక క్షేత్రంలో ఎర్ర జెండాలు ఎగిరాయి. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ వద్ద చేపట్టిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై మేడే జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు గండ్ర దామోదర్ రావు, మండ రమేష్, బొడ్డు రవీందర్, వివిధ యూనియన్ల నాయకులున్నారు. రామగుండం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహంకాళి స్వామితోపాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్రం కార్యాలయంలో నిర్వహించి వేడుకలకు యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైఎర్ర ఎండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.వెంకటేష్, కూసనపల్లి శంకర్, మల్లారెడ్డి, క్రిష్ణమూర్తి, నారాయణ, రాజేశం, రామస్వామి తదితరులున్నారు. వీరాంజనేయ హమాలీ సంఘం, రైస్ మిల్ హమాలీ సంఘం, శ్రీరామ హార్డ్ వేర్‌హమాలీ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మినగర్‌లోని కార్యాలయం వద్ద నిర్వహించిన మేడే వేడుకలకు బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఎర్ర జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి, బడిపల్లి మహేందర్, పొన్నం కిషన్, జంగం రాజ్‌కుమార్, పైడిపల్లి కొమురయ్య, చొప్పరి రాయమల్లు, బిట్టు లక్ష్మినారాయణ తదితరులున్నారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ వద్ద నిర్వహించి వేడుకలకు యువ కార్మిక నాయకులు అంబటి నరేష్ హాజరై ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లింగాల సారన్న, సార్ల ఉదయ్ కిరణ్, పంబాల మహేందర్, బండి అశోక్, బోయిని నాగరాజు, మ్యాక కరుణాకర్ తదితరులున్నారు.

## హమాలీ కార్మికులకు దుస్తువుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులకు, మహిళా కార్మికులకు యూనిఫారం దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆదేశాల అనుసారం మార్కెట్ యార్డ్‌లో పని చేస్తున్న లైసెన్స్ హమాలీ కార్మికులు, దడువాయిలు, మహిళా కార్మికులకు యూనిఫారంలు పంపిణీ చేశామని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న మేడే సందర్భంగా కార్మిక సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరిగంటి కుమార్ బాబు, లెంకలరవీందర్ రెడ్డి, బోయిని ముత్యాలు, మార్కెట్ కార్యదర్శి సతీష్ కుమార్, సెక్యూరిటీ సిబ్బంది అబ్దుల్ సలీం, జూపాక కుమారస్వామి, అమిరిశెట్టి తిరుపతి, ఆర్.శ్రీనివాస్, మోబీన్, షరీఫోద్దీన్, హమాలీ కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం పెంపొందుతుంది

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



క్రీడలతో ఆరోగ్యం పెంపొందుతుందని మద్దికుంట ఎంపిటిసి రాజమణి మహిపాల్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగడి మద్దికుంట మైదానంలో వేసవి కాల కోకో క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని విద్యార్థులందరూ కోకో శిక్షణ శిబిరంలో పాల్గొని మెలకువలు నేర్చుకొని పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజకొమురయ్య, కోచ్ పిఈటి దాసరి రమేష్, ఆశా వర్కర్ రాజ్యలక్ష్మి తదితరులున్నారు.

## మండల వ్యవసాయఅధికారి భాధ్యతలు స్వీకరించిన అనూష

మంథని - ప్రభాతవార్త

మంథని మండల వ్యవసాయ అధికారిణిగా అనూష తిరిగి సోమవారం భాధ్యతలను స్వీకరించారు. గత నాలుగు నెలల పాటు మెటర్నటీ సెలవులో ఉన్న ఏవో తిరిగి మంథని భాధ్యతలు స్వీకరించారు. కాగా ఇంతకాలం ఇంఛార్జ్ ఏవో ముత్తారం మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ వ్యవహరించారు.




## కార్మికులకు అండగా ఉంటూ సమస్యలపైన ఉద్యమిస్తాం

**- విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి**

మంథని - ప్రభాతవార్త




కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తూ వారి ఐక్యతకు కృషిచేసేవిధంగా తాము నిరంతరం కృషిచేస్తామని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. మేడే ను పురస్కరించుకుని సోమవారం స్థానిక ఫ్రెండ్స్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంథని ప్రాంత కార్మికుల సమస్యల సాధనకోసం మంథనిలో గౌతమి అసంఘటిత కార్మిక సంఘంను ప్రారంభించటం జరిగిందన్నారు. మంథని ప్రాంతంలోని వ్యాపార, వాణిజ్య రంగాల్లో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులతో ఈ సంఘం పనిచేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పైన ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో ప్రజాప్రతినిధులో సమావేశాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మేడే ప్రాశస్త ్యం గురించి, కార్మికుల సమస్యలపైన వారికి దక్కాల్సిన హక్కులపైన పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కొండపాక సత్యప్రకాశ్, బూడిద తిరుపతి, సిఐటియు నాయకుడు బూడిద గణేష్, రామగుడు మారుతీరావు, డిగంబర్, మాచిడి రవితేజగౌడ్, కొవ్వూరి రాజలింగు, జమీల్, బత్తుల సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను ఆయన సన్మానించారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డుల అందజేత

రామగిరి - ప్రభాతవార్త



ప్రపంచకార్మికుల దినోత్సం మేడే సందర్భంగా గోదావరిఖనిలో ఐఎన్‌టియుసి కార్యాలయంలో సోమవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండలానికి చెందిన ఆర్జీ 3 ఏరియా కార్మికులు సత్ర సమ్మయ్య, కొలిపా సారయ్య, సయ్యద్ సలీం, ఉడుత శంకర్, పంజాల వెంకటేశ్వర్లను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ సన్మానించి వారికి శ్రమశక్తి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాల అణిచివేత ధోరణి అవలంభిస్తున్న విదానాలను వివరిస్తూ కార్మికులు ఐక్యతగా ఉండి హక్కులను సాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## పేదలపైన పెనుభారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

మంథని రూరల్ - ప్రభాతవార్త

కార్మికులపైన పేదలపైన కే ంద్ర ప్రభుత్వం పెనుభారం మోపేవిధంగా వ్యవహరిస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని వ్యవసాయమార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు బట్టల పంపిణీ కార్య క్రమంలో ఆయన పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ఆధాయాన్ని ప్రజలకు సంక్షేమం అభివృద్ధి రూపంలో ఖర్చుచేస్తుంటే కేం ద్రం పేదల పొట్టకొడుతుందన్నారు. ప్రైవేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాలవారికి అందకుండా పోతున్నాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబాలకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కార్మికులు, రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, బిఆర్‌ఎస్ నాయకులు ఆకుల కిరణ్, శంకర్‌గౌడ్, శంకర్‌లాల్ తో పాటు

## పెళ్లి పేరుతో వేధించిన వ్యక్తికి జైలు శిక్ష

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన సైదుల శంకర్ ఇదే గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమిస్తున్నానని వేధిస్తూ ,పెళ్లి చేసుకుంటానని నమ్మించి పెళ్లి చేసు కోవాలని కోరగా అత్యా యత్నం చేశాడని నాలుగు మూడు 2022 రోజున బాధితురాలు జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ కేసును విచారణ చేసి సాక్షులను కోర్టు ముందు ప్రవేశపెట్టగా పెద్దపల్లి మెజిస్ట్రేట్ ఆర్జున్ నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించాడు. ఈ కేసును సీఐ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ త్వరగా కేసు దర్యాప్తు చేసి సాక్షులను ప్రవేశపెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎస్సై కోర్డు కానిస్టేబుల్ సందీప్,శ్రీనివాసులను రామగుండం సీపీ రమా,రాజేశ్వరి,ఐపిఎస్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ ఏసీపీ ఎడ్ల మహేష్‌లను అభినందించారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### ఎంపీపీ స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



గాలి బీభత్సవం వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. దూళికట్ట,ముప్పిరితోట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడ్డ భారీ వర్షాలకు రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు అధైర్య పడవద్దు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దారి మనోహర్‌రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి వరి కొనుగోలు కేంద్రాల్లో కాంటలు త్వరగా ఏర్పాఉ చేసి కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటు ందన్నారు. సర్పంచులు గొల్లె కావేరి భూమేష్, ఐలయ్యయాదవ్ ,సింధుజ,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి, రామిరెడ్డిలతో పాటు అధికారులు ఉన్నారు.

## మేడే నాడు పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం బాధాకరం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న హక్కుల దినోత్సవం మేడే రోజు గ్రామపంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు కేకే మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీఎస్‌లవి న్యాయమైన డిమాండ్లని దేశ స్థాయిలో గ్రామాలకు గుర్తింపు తెచ్చిన ఘనత పంచాయతీ కార్యదర్శులదే అన్నారు. దేశ స్థాయిలో గ్రామాలకు అవార్డులు తెచ్చిన పంచాయతీ కార్యదర్శులపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యబద్దంగా, ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వం మెడలు వంచైనా గ్రామపంచాయతీ కార్యదర్శులకు న్యాంయ జరిగేలా చూస్తామన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అప్పుడు సబ్బండ వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### రైతులు ఆందోళన చెందవద్దు
### ప్రభుత్వం అండగా ఉంది
### రైతులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దు
### సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. సోమవారం మానకొండూర్ మండలంలోని వేగురుపల్లి, లక్ష్మీపూర్, ఊటూర్ గ్రామాలలో అకాల వర్షాలవల్ల తడిసిన వరి ధాన్యం నేలపాలైన వరిపంటను మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, తహసీల్దార్ లక్ష్మారెడ్డితో కలిసి సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి,రామకృష్ణారావు పంటలను పరిశీలించారు. వేగురుపల్లి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యన్ని చూపిస్తూ రైతులు గుండెలు పగిలేలా ఏడుస్తూ కన్నీరు పెట్టుకుంటూ, ఆరుకాలం కష్టపడి పండించిన



పంట రాళ్లవానకు దెబ్బతిన్నదని, వరికోత కోసి కొనుగోలు సెంటర్లలో ఆరబెట్టిన వరిధాన్యం తడిసి ముద్దయిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు విన్నవించారు. కొనుగోలు కాంద్రాలలో సెంటర్ నిర్వాహకులు రైతుల పట్ల ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, రైతుల అండగా ప్రభుత్వం ఉందని భరోసా కల్పించారు. రాళ్లవానతో నష్టపోయిన వరిపంటతో పాటు మామిడి తోటలను పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు సూచించారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌలు రైతులు ఎక్కువగా ఉన్నందున పట్టాదారులతో మాట్లాడి పట్టాదారు జిరాక్స్ కాపీలను కౌలుదారులకు ఇప్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలు రాజకీయాలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, తుమ్మల అర్చన, కనుకుంట్ల సంగీతఅభిలాష్, నాయ కులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మందల సంపత్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సతీష్,



సిరిశెట్టి రాజేందర్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, కొట్టె రఘు, దండబోయిన శేఖర్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ సీఈవో రవీందర్, టీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



అకాల వర్షానికి నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రంగపేట, వెల్ది గ్రామాలలో అకాల వర్షంతో నష్టపోయిన వారి పంటలను తడిసిన ధాన్యాన్ని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అంచనావేసి వెంటనే ప్రతి రైతును ఆర్థికంగా ఆదుకోవాలని, లేనియెడల రైతుల పక్షాన ఆందోళన చేస్తామని కాంగ్రేస్ పార్టీ నేతలు హెచ్చరించారు. రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులు ఇంతగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల నాయకుడు గసిగంటి సంపత్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, జేరిపోతుల సతీష్, బాబురావు, ఎండి సత్తార్, రామిడి తిరుపతి, కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

కార్మిక దినోత్సవ వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సిద్ది రాములు, సత్యం, భిక్షపతి, దోసల ఉపేందర్, బలరాంలతో పాటు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఆయా గ్రామాల సర్పంచులు కార్మిక జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా మే డే వేడుకలు

*చందుర్తి, ప్రభాతవార్త :*



చందుర్తి మండల కేంద్రంతో పాటు బండపల్లి, సనుగుల తదితర గ్రామాల్లో హమాలీ సంఘం ఆధ్వర్యంలో 137వ మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్యలు మాట్లాడుతూ 1886 అమెరికాలోని చికాగో నగరం, హే మార్కెట్లో 8 గంటల పని విధానం వెట్టి చాకిరి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాన్ని సహించలేని బ్రిటీష్ పోలీసులు యజమానులకు తొత్తులుగా మారి జరిపిన మారణకాండలో ఆరుగురు కార్మికులు అమరుల య్యారన్నారు. వేలాది మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయని, అనేక మందిపై అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించారన్నారు. 137 ఏండ్ల క్రితం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ త్యాగాల సాక్షిగా ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే, ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు. ప్రపంచ దేశాలన్నింటిలో కష్టజీవులు జరుపుకునే ఏకైక పోరాట దినం మేడే. సిఐటియు మేడేను పండుగలా కాకుండా దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల దినంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు న్యాత జార్జ్, కొండ లక్ష్మణ్‌గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు మురళి, రవి, ప్రకాష్, కార్మికులు, తోట లచ్చయ్య, శ్రీనివాస్, మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మే డే ఉత్సవాలు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

137వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ముఖ్య కూడళ్లలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించి అమరుల త్యాగాలను పాట రూపంలో పాడుతూ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం నేతలు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామికుల త్యాగాలను, కార్మికుల హక్కులను గుర్తు చేసుకుంటూ మే డే వేడుకల ఘనంగా జరుపుకున్నామని కార్మికుల హక్కుల కోసం ఎంతటి వారితోనైనా భవిష్యత్తులో పోరాటం చేయడానికి వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ కార్మికరంగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్
- కలెక్టర్‌కు ఫోన్‌లో సమస్య విన్నపం

చందుర్తి, ప్రభాతవార్త :



ఆదివారం సాయంత్రం చందుర్తి మండలంలో కురిసిన భారీ రాళ్ళ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలో ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, నర్సింగాపూర్, రామన్నపేట గ్రామాలలో దెబ్బతిన్న పంటపొలాలను తడిసిన ధాన్యం కుప్పలను డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలనే ఆలోచన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రాళ్ళ వర్షానికి పంట నష్టం జరిగి రైతుకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంట పొలాల్లో రాలిన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని చూసి రైతు బాధను అర్థం చేసుకోవాలని ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేసి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాలిన వడ్లకు ప్రతి ఎకరానికి 25 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారితో మాట్లాడి వ్యవసాయ విస్తరణ అధికారులతో ఆయా క్లస్టర్‌లలోని రైతుల పొలాలు సందర్శించి నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన కొనిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, నష్టపోయిన రైతులకు పరిహారం అందివ్వాలని లేనియెడల రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు బొజ్జ మల్లేశం, బానాల రవీందర్‌రెడ్డి, వట్టిమల్ల రవి, శ్రీనివాసరెడినడ, అంచ శ్రీహరిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి

- సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ
- మండల వ్యాప్తంగా ఘనంగా 137వ మేడే వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలని సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. సిపిఎం-సిఐటియు ఆధ్వర్యంలో తంగళపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా 137వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తంగళపల్లి మండలంలోని కేసీఆర్ నగర్ కాలనీ గేటు ముందు నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ జెండాను సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ ఆవిష్కరించారు. అనంతరం టెక్స్‌టైల్ పార్కు ఇందిరమ్మ కాలనీ గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు పులి గోపాల్ ఆవిష్కరించారు. టెక్స్‌టైల్ పార్కు గేటు వద్ద యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, తంగళపల్లి మండల కేంద్రంలోని సిపిఎం-సిఐటియు మండల కార్యాలయం వద్ద, తంగళపల్లి కార్మిక భవనంలో పార్టీ సీనియర్ నాయకులు కుడిక్యాల కనకయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన డీజే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



నాయకులు మోర అజయ్, బుర్ర శ్రీనివాస్, గోవిందు లక్ష్మణ్, మూషం శంకర్, సామల కవిత, గడ్డం ఎల్లయ్య, గోరంతల రాజమల్లు, సామల నర్సయ్య, అక్కల శ్రీనివాస్, హరిదాసు, సదానందం, వేణు, రవీందర్, శుభోశేఖర్, రాజు, శేఖర్, సంపత్, సతీష్, మండలంలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనుగోళ్ళలో జాప్యం వల్లే రైతులకు ఇబ్బందులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యం వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని కొనుగోలు కేంద్రాల నుంచి వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తే వర్షాల వల్ల రైతులకు ఇబ్బంది కలిగేది కాదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రతీ ఎకరాకు ఇరవై అయిదు వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొప్పు రమేష్, దీటి నర్సింలు, ముద్దం రాజు, వెల్ముల రాంరెడ్డి, వేముల సత్యంగౌడ్, శీల ప్రశాంత్, శ్యాగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా మే డే వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు జెండా ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్‌లాంటి విపత్కర సమయంలో కార్మికులు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్మికులకు వేతనాలను పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపాతి అన్నారు. మున్సిపల్ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు, సిఐటియు నాయకులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మహిళా కార్మికులకు చీరల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ కార్మికులకు సోమవారం బిజెపి రాష్ట్ర నాయకురాలు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ శాలువాతో ఘనంగా సత్కరించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుల ఉమ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు. కార్మికులకు రావల్సిన హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాడాలన్నారు. విపత్కర సమయాలలో కూడా ప్రజల ప్రాణాల కోసం వారి ప్రాణాలను పణంగా పెడుతూ పట్టణాలు గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం బిజెపి పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, బిజెపి నాయకులు అన్నారం శ్రీనివాస్, హరీష్, సిఐటియు నాయకులు గుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల కార్యాలయాన్ని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రెడ్డి సంఘం అభివృద్ధికి మండల కార్యవర్గం పాటుపడాలన్నారు. రెడ్డిలందరూ కుల సంఘం బలోపేతానికి కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, మండల రెడ్డి సంఘం సభ్యులు, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసంవత్సరం తొలిమాసంలో ఆర్జీ 3లో 101శాతం ఉత్పత్తి

రామగిరి - ప్రభాతవార్త



ఆర్థికసంవత్సం 2023-24లో తొలి మాసంలో ఆర్జీ 3 పరిధిలో 101శాతం బొగ్గుఉత్పత్తి జరిగిందని జిఎంలు టివి రావు, కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. గడిచిన ఏప్రిల్ నెలలో 1వ గని 2.50లక్షల టన్నులకు గాను 2.80లక్షల టన్నులు, ఓసిపి 2 గనిలో 1.90లక్షల టన్నులకు గాను 1.65టన్నులు, ఆర్జీ3 ఏరియా మొత్తం మీద 101శాతం ఉత్పత్తి సాధించిందన్నారు. ఇదేస్ఫూర్తితో రానున్న నెలల్లో ఉత్పత్తిని సాధించాలన్నారు. ఏప్రిల్ నెలలో నాగెపల్లి గ్రామంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించటం జరిగిందన్నారు. అదేవిదంగా జూలపల్లి, రత్నాపూర్ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం ప్రారంభించామన్నారు. మేడేను పురస్కరించుకుని ఆర్జీ3 ఏరియా నుండి ప్రభుత్వం ద్వార శ్రమశక్తి అవార్డును స్వీకరిస్తున్న గౌతం శంకరయ్య, జక్కుల దామదర్, పింగిలి సంపత్‌రెడ్డి, అల్లంకి రామారావులకు వార అభినందనలు తెలిపారు.

# అధైర్యపడకంటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

రామగిరి - ప్రభాతవార్త



అకాల వర్షంతో ధాన్యం తడిసిన రైతులకు భరోసా కల్పించటానికి బిఆర్‌ఎస్ నాయకులు మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. సోమవారం మండలంలోని బేగంపేట, నవాబ్‌పేట, రత్నాపూర్ కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని వారు సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉందని ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు, జడ్పీటీసీ మేదరవేని శారద కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవిందర్, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పివి రావు, బుర్ర పద్మశంకర్‌గౌడ్, గాజుల ప్రశాంతి, ఎంపిటిసి రాజసంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నిర్మాణం కూల్చివేత

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో పోచమ్మగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 272లో అనుమతులు లేకుండా వేస్తున్న నిర్మాణాన్ని సోమవారం చందుర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి పోలీసుల సహకారంతో కూల్చివేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని తహసీల్దార్ మజీద్‌కు అందిన సమాచారం మేరకు పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మజీద్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్రామిక లోకానికి గుర్తింపు మేడే

## - కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు



పాలకుర్తి, ప్రభాతవార్త.

శ్రామిక లోకానికి మేడే గుర్తింపు తీసుకు వచ్చిందని కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కేశోరాంలో జరిగిన మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తన సహచర యూనియన్ నాయకులతో కలిసి ఆయన యూనియన్ కార్యాలయంలో మేడే జెండాను ఆవిష్కరించారు. బానిస సంకెళ్లు తొలగి 8గంటల పని దినాన్ని మేడే తీసుకు వచ్చిందని, అలాంటి పోరాటంలో అమరులైన కార్మికులందరికీ జోహార్లని ఆయన అన్నారు. కార్మికులంతా హక్కుల కోసం పోరాడి సాధించుకున్న ఘనత మేడేదని ఆయన అన్నారు. మేడే కార్మికుల్లో ఐక్యతకు స్ఫూర్తినిచ్చిందని ఆయన చెప్పుకువచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌తోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పోతుల ప్రసాద్, పుప్పాల రమేష్, ఈదునూరి నారాయణ, దశరథం, పుట్ట కొమురయ్య, మహమ్మద్ షఫీ, దేవి శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రపంచ కార్మికుల పండుగ మేడే

ప్రపంచ కార్మికుల పండుగ మేడే అని కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య అన్నారు. కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మేడే ఉత్సవాలు కేశోరాం కంపెనీలో యూనియన్ ప్రధాన కాల్వ అంజయ్య మేడే జెండాను ఆవిష్కరించారు. ఎర్ర జెండా ద్వారా కార్మికులకు గుర్తింపు వచ్చిందని, చికాగోలో కార్మికులు పోరాట ఫలితమే 8గంటల పని దినమని కాల్వ అంజయ్య అన్నారు. కార్యక్రమంలో రడపాక మల్లేష్‌తోపాటు సురేష్ తదితరులున్నారు.

# పదవీ విరమణ కార్మికునికి సన్మానం

పాలకుర్తి, ప్రభాతవార్త.



సుదీర్ఘ కాలం పాటు కేశోరాంలో కాంట్రాక్టు కార్మికునిగా పని చేసి పదవీ విరమణ పొందిన రావుల నారాయణను కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య మేడే ఉత్సవాల్లో భాగంగా ఘనంగా సన్మానించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కాల్వ అంజయ్య నారాయణను శాలువాతో సత్కరించి జ్ఞాపికను

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయకుంటే ఆందోళన

చొప్పదండి ప్రభాతవార్త:

దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయకుంటే రైతులకు అండగా నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును వారు సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేయడం లేదని దానివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. మార్కెట్ యార్డులో వ్యాపారస్తులు వారి ధాన్యాన్ని షెడ్లలో,గోదాములలో భద్రపరుచుకుంటున్నారని రైతుల ధాన్యం వర్షానికి కొట్టుకుని పోతుందని ఆవేదన చెందారు. వ్యాపారుస్తులు ఆ దాన్యాన్ని తీసివేయాలని రైతులకు వాటిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి



సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్, నాయకులు నిజానపురం చందు, కునమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పలు ప్రాంతాలలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఎగురవేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి మాట్లాడుతూ కార్మికులు లేనిదే వ్యవస్థ లేదని ప్రతి దానిలో కార్మికుల పాత్ర క్రీయశీలకంగా ఉంటుందనిఅన్నారు. కార్మికుల హక్కుల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేకర్, నాయకులు స్వామిరెడ్డి, పలువురు కార్మిక సంఘ నాయకులు పాల్గోన్నారు.

# మొక్కజోన్న కేంద్రాలను పరిశీలించిన సత్యరాజ్‌వర్మ



చొప్పదండి ప్రభాతవార్త:

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ మండల పరిధిలోని రాగంపేట, రెవెల్లి, ఆర్నకొండ, చొప్పదండి, గుమ్లాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుకు మద్దతు ధర చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, దాసరి రవిశాస్త్రీ, గోగురి లక్ష్మినారాయణ, గుర్రం మధుకర్ రెడ్డి, బొమ్మెన లక్ష్మిరాజం, నౌముల కరుణాకర్ రెడ్డి, సంతోష్‌కుమార్, గౌరెమియా, సిర్ర ఎల్లయ్య, కొత్తూరి సంపత్, కుడిదల నరేష్, తదితరులు పాల్గోన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి అభివృద్దికి పట్టణానికి చెందిన చిదుర మునిరాణి సతీష్ దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వహకులకు 10116 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఆలయం ప్రారంభమైందని మరికొంత అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని దాతలు ముందుకు వచ్చి స్వచ్చందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, కొల్లూరి జితేందర్, తదితరులు పాల్గోన్నారు.

## సాయిబాబా ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సేవలు

చొప్పదండి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా పోలాసా గ్రామంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి ఆద్వర్యంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అన్నదాన కార్యక్రమం, పల్లకిసేవా, అష్టోత్తర శతకాల శాల ఊరేగింపు తదితర కార్యక్రమాలలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ నిర్వహకులు సేవాదళ్ సభ్యుల సేవలను ప్రశంసించారు.

# కార్మికులకు దుస్తుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో హమాలీలు, ఆడకూలీలకు మేడే సందర్భంగా దుస్తులను పంపిణి చేశారు. ఈ మేరకు మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి ఆద్వర్యంలో 108 మంది హమాలీలకు, 104 మంది ఆడ కార్మికులకు దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, డైరెక్టర్లు గాండ్ల శ్రీనివాస్, నలుమాచు కాశీనాథం, ఉస్కెమల్ల మధు, దీటి మధు, తాళ్లపల్లి రాజమల్లయ్య, ఏనుగు స్వామి రెడ్డి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మార్కెట్ యార్డులో వసతులు కల్పిస్తాం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటిలో రైతులకు అన్ని వసతులు కల్పస్తామని మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు అకాల వర్షానికి మార్కెట్‌లో తడిసిన ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. మార్కెట్ యార్డులో ఏలాంటి కుప్పలు మిగలకుండా పిఎసిఎస్ సొసైటి ద్వారా కొనుగోలు చేపిస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేకర్,నలుమాచు కాశీనాథం, ఉస్కెమల్ల మధు, దీటి మధు, తాళ్లపల్లి రాజమల్లయ్య, ఏనుగు స్వామి రెడ్డి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# జైపాల్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :**

137వ మేడే దినోత్సవ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో ఘనంగా కొత్త జయపాల్ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం నగరంలోని పలు లేబర్ అడ్డాల వద్ద కార్మికులతో కలిసి మేడే ఉత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా నగరంలోని పొట్టి శ్రీరాములు జంక్షన్, టవర్ సర్కిల్, భాగ్యనగర్, లేబర్ అడ్డాల వద్ద జయపాల్ మిత్రమండలి సభ్యులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకై కార్మికులు సంఘటితంగా పోరాటం చేయాలని వారన్నారు. జైపాల్ మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యంలో కార్మికులతో మేడే వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, శ్రీరాముల జైపాల్, అడిచర్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్, యండి అసీఫ్, రామనుజం తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు బట్టల పంపిణి

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోనిగోపాల్‌రావుపేట మార్కెట్ యార్డులో సోమవారం కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి ఆద్వర్యంలో హమాలీ కార్మికులకు బట్టలు పంపిణి చేశారు. హమాలీ కార్మిక సంఘం అద్యక్షులు గుంటి రాజమల్లు కార్మిక జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్‌చాడ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు బత్తిని తిరుపతి, గడ్డం మోహన్‌రావు, కొడిమ్యాల రాజేశం, హమాలీలు, మార్కెట్ కమిటి సిబ్బంది పాల్గొన్నారు.

## వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల వర్క్‌షాప్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో " జెఓటి " అంశం పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం 01వ తేది నుండి ఈనెల 05వ తేది వరకు కొనసాగుతుందని అన్నారు. మొదటి రోజు బి. మల్లేశం ఆర్డినోకిట్స్ ఉపయోగించి విద్యార్థులతో ప్రయోగాలు చేయించారు. ఈ వర్క్‌షాప్ లో మూడవ, నాలుగవ సంవత్సరం సిఎస్ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్, వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ గులాబీ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కాసార్ల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టేముక్కుల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్లను మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సోమవారం పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చిన్నపాటి వర్షం పడి పంట నష్టం జరిగినా రైతుకు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తో ఫోన్‌లో మాట్లాడుతూ రైతుల వద్ద క్వింటాల్ కు ఏడు కిలోల చొప్పున కటింగ్ చేస్తూ ట్రక్ షీట్ ఇస్తలేరని, నెల రోజుల క్రితం ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభిస్తే నేడు రైతులకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. ఓ వైపు రైతులు గోసపడితే రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని ఎటువంటి కటింగ్‌లు లేకుండా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌ఎల్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల సంపత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కాసర్ల సంపత్, ఎంపిటిసి బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, ఎండి. సమద్, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చెపట్టాలి

**రామడుగు ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బిఎస్పీ పార్టీ మండల అద్యక్షురాలు బూత్కూరి కాంతా డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వాగుపై శిథిలావస్థకు చేరుకున్న పాత బ్రిడ్జిను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం బుత్కూరి కాంత మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం ఏడు కోట్ల 90 లక్షల రూపాయలు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ నేటి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయడం, చేయకపోవడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి మీదుగా పెగడపల్లి, రామడుగు మండలాల నుండినిత్యం వేలాదిమంది కార్మికులు కర్షకులు విద్యార్థులు వివిధ పనుల మీద వెళ్లేవారు ఏ క్షణాన కూలిపోతుందోనని భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కాంట్రాక్టర్ ప్రజా ప్రతినిధుల లబ్ది కోసమే ఆగమేఘాల మీద బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టారని అదికార పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్ల వద్ద లక్షల రూపాయలు కమిషన్‌ల రూపంలో దండుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా సంబందిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టే విధంగా కాంట్రాక్టర్‌ను ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ తరుఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మల్యాలలో స్కూటీ అదుపు తప్పి మహిళ కానిస్టేబుల్ మృతి

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు ముగించుకుని మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి మహిళ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మల్యాలలో విషాదం నెలకొంది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిసి టిఎన్సి రైటర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ వేదశ్రీ (33) సోమవారం మధ్యాహ్నం స్టేషన్ లో పనులు ముగించుకుని తన హోండా యాక్టివా టిఎస్ 02 ఈఎక్స్9339 పై ఇంటికి వెళ్తున్న క్రమంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో బైక్ అదుపుతప్పిన సంఘటనలో వేద శ్రీకి తలకు తీవ్రంగా గాయపడగా, విషయం తెలుసుకున్న మల్యాల పోలీసులు వెంటనే అంబులెన్స్ తెప్పించి జగిత్యాల ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందింది. 2018 బ్యాచ్ కు చెందిన వేద శ్రీ స్వస్థలం కరీంనగర్ కాగా, కానిస్టేబుల్ గా మొదట రామడుగు ఆ తర్వాత ఎల్లారెడ్డి పేట స్టేషన్‌లో విధులు నిర్వహించగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జోనల్ విధానం వల్ల గత ఏడాదిన్నర క్రితం మల్యాల స్టేషన్ కి బదిలీ జరిగింది. అప్పటి నుండి స్టేషన్‌లో సిసిటిఎన్‌ఎస్ విభాగంలో రైటర్ గా విధులు నిర్వహిస్తుంది. ఇటీవల జరిగిన ఎస్ఐ అర్హత పరీక్షలు కూడా సెలవు పై వెళ్ళి హాజరైంది. గత వారం క్రితమే తిరిగి మల్యాల స్టేషన్‌లో విధులకు హాజరై దుర్మరణం చెందడం పట్ల పోలీసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. కాగా వేదశ్రీ తన వాహనంపై వెళ్ళే సమయంలో హెల్మెట్ ధరిస్తే తలకు తీవ్ర గాయం అయ్యేది కాదని, పలువురు అంటున్నారు. కాగా రెండు ఏళ్ళ బాబు కలిగిన వేదశ్రీ మృతి పట్ల జిల్లా ఎస్‌పి భాస్కర్ జగిత్యాల ఏరియా ఆసుపత్రికి చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలి

**రామడుగు ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మికుల దినోత్సవానికి కారణమైన చికాగో అమరుల స్ఫూర్తితో నరేంద్రమోడి కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టి హక్కుల పరిరక్షణ కోసం కార్మిక లోకం పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యాడ సృజన్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రామడుగు, గోపాల్‌రావుపేట, లక్ష్మీపూర్, దేశారాజ్‌పల్లి, గుండి, షానగర్, తదితర గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక లోకం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ, చట్టాలను నరేంద్రమోడి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కార్మిక సంక్షేమం కోసం పనిచేయకుండా పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తూ దోపిడి వర్గాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. 8 గంటల పనిదినాల కోసం ఆరోజు కార్మికవర్గం వీరోచిత పోరాటాలు చేసి ప్రాణత్యాగం చేసి హక్కులను సాధించుకున్నారని పని గంటలు తగ్గించుకున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడులుగా తెచ్చి హక్కులను కారాస్తుందని శ్రమకు తగిన ఫలితం లేకుండా పని గ్యారంటి హామీ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొడిశాల తిరుపతి గౌడ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, నాయకులు ఆశా వర్కర్స్ రబియా బేగం, నేరేళ్ల మంజుల, దాసరి రేణుక,రాజమణి, అనురాధ, ధర్మా, మిరియాల ఎఐటియూసి నాయకులు శంకరయ్య, నర్సయ్య, మ్యాక స్వామి, నాంపల్లి, మల్లయ్య, ఓదెలు, అరవింద్, రవి పెయింట్స్ వర్కర్స్ యూనియన్ లింగస్వామి, విక్రమ్, వేల్పుల హరికృష్ణ, దాసరి బాబు, గ్రామ పంచాయితి వర్కర్స్ నాయకులు దాసరి కనుకయ్య, దాసరి రాజు,గంగవ్వ, లచ్చవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ భరోసా సభ పోస్టర్ ఆవిష్కరణ

**రామడుగు ప్రభాతవార్త:**



ఈనెల 7న హైద్రాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ భరోసా బిఎస్పీ సభకు వేలాదిగా ప్రజలు కార్యకర్తలు హాజరు కావాలని పార్టీ మండల అద్యక్షురాలు బూత్కురి కాంత కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చలో హైద్రాబాద్ తెలంగాణ భరోసా సభ బిఎస్పీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా తెలంగాణలో జరుగుతున్న బహుజన్ సమాజ్ పార్టీ సభకు జాతీయ అద్యక్షురాలు మాయావతి రాష్ట్ర అద్యక్షులు ఆర్‌ఎస్‌ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో ముఖ్య అథితిగా హాజరుకానున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గం ఉపాధ్యాక్షులు షమీం, చొప్పదండి నియోజకవర్గం కల్లెం తిరుపతి, మండల ఉపాధ్యాక్షులు బాణాల రవి, ప్రధాన కార్యదర్శి నూనె సత్యం, మండల కార్యదర్శి చెరుకు జనార్ధన్, వెదిర సెక్టర్ అద్యక్షులు కాశిపాక తిరుపతి, సెక్టార్ కార్యదర్శి గోపాల్‌రావుపేట కార్యదర్శి మచ్చ సంపత్, మానుపాటి సుధాకర్, మౌనిక, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి బియ్యం బ్యాగ్‌ల వితరణ

**రామడుగు ప్రభాతవార్త:**



నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తి కొమురయ్య కొమురమ్మ దంపతుల కుమార్తె కళ్యాణి వివాహానికి ఆర్థిక సహాయంగా రామడుగు గ్రామ మాజీ వార్డు సభ్యులు ఎండి ఆరీఫ్ 50 కిలోల రైస్‌బ్యాగులు, 8లీటర్ల వంటనూనెను సోమవారం వారి కుటుంబానికి అందించి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. నిరుపేద యువతి వివాహానికి ఆరిప్ స్వచ్చందంగా ముందుకు వచ్చి తనవంతు సహాయ సహకారాలు అందించడం పట్ల గ్రామస్తులు, యువకులు, విద్యావంతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెట్టుపల్లి అనిల్, కీర్తి సంతోష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు యంత్రాంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడాలేని విధంగా సిఎం కెసిఆర్ పోలీసు యంత్రాంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. కొత్తగా నిర్మించిన రామగుండం కమీషనరేట్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైనట్లు ఆయన చెప్పారు. ఈ నెల 8న ఐటి శాఖ మంత్రి కెటిఆర్, హోం మినిస్టర్ మహమూద్ అలీ చేతుల మీదుగా రామగుండం కమీషనరేట్ నూతన భవన ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీతో కలిసి ఆయన సోమవారం రామగుండం కమీషనరేట్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఛాంబర్, అడిషనల్ డిసిపిల ఛాంబర్స్, కాన్ఫరెన్స్ హాల్, గ్రీవెన్స్ సెల్ హాల్, సిసి కెమరాల కమాండ్ కంట్రోల్ రూమ్స్, మీటింగ్ హాల్, రిసెప్షన్ కౌంటర్, కమీషనర్ కార్యాలయ వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది రూమ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కోలేటి మాట్లాడారు. 28 ఎకరాల స్థలంలో 38 కోట్ల 50లక్షల రూపాయల వ్యయంతో అధునాతన హంగులతో పోలీస్ కమీషనరేట్ భవనాన్ని నిర్మించామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పోలీస్ కమీషనరేట్లు, ఎస్పీ బిల్డింగ్‌లు సిద్ధమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు సిఎం కెసిఆర్ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రారంభోత్సవ నేపథ్యంలో ఇంకా మిగిలి ఉన్న చిన్ని చిన్న పనులు ఉంటే త్వరితగతిన



పూర్తి చేయాలని పోలీసు అధికారులకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ శ్రీనివాస్‌కు, అధికారులకు కోలేటి సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్, ఎసిపి ఎడ్ల మహేష్, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, గోదావరిఖనివన్ టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్, రామగుండం సిఐ చంద్రశేఖర్, ఆర్‌ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు, ప్రసాద్, సిసి మనోజ్ కుమార్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎఇ సాయి చంద్, వినయ్, డిఇఇ విశ్వనాథం, ఇఇ శ్రీనివాస్, ఎస్ఇ తులసిధర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కరం చూపాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించే ఫిర్యాదులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్‌డివో శ్రీనివాస్‌రావు, వేములవాడ ఆర్‌డివో పవన్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రైతులు అధైర్యపడవద్ద .. ప్రతి ధాన్యం గింజను కొంటాం

- అదనపు కలెక్టర్ జీ.వీ.శ్యాంప్రసాద్‌లాల్

**కరీంనగర్, ప్రభాతవార్త :** రైతులు అధైర్యపడవద్దని, ప్రతి ధాన్యం గింజను కొంటామని అదనపు కలెక్టర్ జీ.వీ.శ్యాంప్రసాద్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగి ఏప్రిల్ 30 వరకు 2025 మంది రైతుల నుండి 1,41,796 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశామని, గత యాసంగిలో 2022లో ఏప్రిల్ 30వ తేదీ నాటికి 1373 మంది రైతుల నుండి 84,084 క్వింటాళ్ళ వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని, గత యాసంగి కంటే ఈ యాసంగిలోనే ధాన్యం కొనుగోళ్ళు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అకాల వర్షాల వల్ల తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తేవాలని ఆయన సూచించారు. రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు.



# జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో దంతవైద్యవిభాగం అరుదైన రికార్డు

-ఒకే నెలలో ఒకే వైద్యుడు 500లకు పైగా సర్జరీ చేసిన వైనం

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు భారతదేశ చరిత్రలో ప్రభుత్వ ఆసుపత్రి దంత విభాగం ఆయుష్మాన్ భారత్‌లో కానీ ఆరోగ్యశ్రీ పోర్టల్‌లో కానీ ఒక్క నెలలో ఒకే డాక్టర్ 500పైగా సర్జరీలు చేయడం ఇదే ప్రథమం అని, 100కు పైగా మేజర్ కేసులు చేసిన చరిత్ర లేదని, కానీ ఇప్పుడు ఇది కరీంనగర్ జిల్లా ఆసుపత్రి దంత విభాగం కైవసం చేసుకుందని సీఎస్ఆర్ఎంవో డాక్టర్ జ్యోతిశ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. 10 నెలల నుండి తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా దంత వైద్య విభాగం మొదటి స్థానంలో నిలస్తూ వస్తుందని, ఇప్పుడు ఏకంగా ఒకే నెలలో ఒకే డాక్టర్, డాక్టర్ వాడే రవిప్రవీన్‌రెడ్డి 573 సర్జరీలు చేశారని, ఇందులో 461 మైనర్ సర్జరీలు, 112 మేజర్ సర్జరీలలో 103 కేసులు ఆరోగ్య శ్రీ నుండి అనుమతి పొంది సర్జరీ చేయడం అనేది భారతదేశ



ప్రభుత్వ ఆసుపత్రుల చరిత్రలో ఇదే తొలిసారి, ఇది ఒక చరిత్ర, సరికొత్త రికార్డు సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్, డీఎం అండ్ హెచ్‌వో లలితా దేవీ, ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నరేందర్, కోశాధికారి డాక్టర్ వర్షి, ఎసీహెచ్ ఇంచార్జ్ డాక్టర్ మంజుల, ఇంచార్జ్ ఆర్ఎంవో డాక్టర్ నవీన, వివిధ విభాగాల వైద్యులు, డెంటల్ అసిస్టెంట్ రమణ, డెంటల్ హెల్పర్ లలితలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటో రియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వా లని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 21 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు,భార్యభర్తల మధ్య విభేదాలు,ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మేడిపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు 8 మందిని గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన విషయంలో విచారణ జరిపి కేసు నమోదు చేయాల్సిందిగా మెట్‌పల్లి డిఎస్పీని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజాసమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రైల్వే హమాలీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక చట్టాల గురించి వివరించారు. సదస్సులో హమాలీ సంఘం ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ లీడర్ వెంకట్ రెడ్డి, సంపత్, జితేందర్ రెడ్డి, ఉప్పు రాజన్న తదితరులున్నారు.

